APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | గురువారం,30 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 61 | పేజీలు 12 | వెల : 5/-

## 51మంది మావోయిస్టుల లొంగుబాటు



ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల లొంగుబాటు పర్వం కొనసాగుతోంది. బీజాపుర్ జిల్లాలో బుధవారం ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ ఎదుట 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిపై రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. వారిలో 9 మంది మహిళలు, 42 మంది పురుషులు ఉన్నట్లు చెప్పారు. వీరందరూ మావోయిస్టు పార్టీ కంపెనీ నంబరు 1, 2, 5 సభ్యులని ఆయన వివరించారు. ఇటీవల ఆయుధాలతో వనం నుంచి వచ్చిన 21 మంది మావోయిస్టులు ఆయుధాలతో కాంకేర్‌లోని జంగిల్‌వార్ కళాశాలలో ఐజీ సుందర్‌రాజ్, ఎస్పీ ఐకే ఎలిసెల ఎదుట అధికారికంగా లొంగిపోయారు.

## ఎవ్వరి భద్రత కోసమో బండి ప్రకాష్ లొంగుబాటు?..

వివరాలు 2లో..









## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానిక దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి తుమ్మల...

మొంత తుఫాను తీరం దాటిన నేపథ్యంలో గత రాత్రి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం ఖమ్మం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్లో మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్లకు మంత్రి తుమ్మల పలు సూచనలు, కీలక ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, రైతులు రైతులు, పశువుల కాపర్లు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని, అందుకోసం పోలీసు సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రధాన రిజర్వాయర్లు నిండుకుండలా ఉన్నాయని, ఈ వర్ష ప్రభావంతో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది చెరువుల వద్ద పర్యవేక్షణ గా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి తుమ్మల కోరారు.

## నిషేధిత భూములు
# కోటి ఎకరాలు?
### సిద్ధం చేస్తున్న రెవెన్యూ యంత్రాంగం

- నిషేధిత భూముల జాబితా రూప కల్పనలో యంత్రాంగం నిమగ్నం
- నిషేధిత భూముల జాబితాకు ఇప్పటికైనా మోక్షం కలిగేనా?
- భూములవివరాలు వెబ్‌సైట్లో పొందుపరుస్తారా?లేక వదిలేస్తారా?
- భూముల రిజిస్ట్రేషన్ల పారదర్శకత, కచ్చితత్వం కోసం చర్యలు
- రిజిస్ట్రేషన్ యాక్టు లోని సెక్షన్ 22-ఏ ప్రకారం గెజిట్ నోటిఫికేషన్

చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

నిషేధిత భూముల జాబితా రూపకల్పనలో రాష్ట్రంలో రెవెన్యూ యంత్రాంగం నిమగ్న మై ఉంది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత జాబితా కింద ప్రస్తుతం ఉన్న భూములతో పాటు కొత్తగా చేర్చే వాటితో సవరణ జాబితాను పక్కాగా ప్రకటించనున్నారు.

**నిషేధిత భూముల జాబితా రూప కల్పనలో యంత్రాంగం నిమగ్నం**

నిషేధిత భూముల జాబితా రూపకల్పనలో రాష్ట్రంలో రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై ఉంది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు నిషేధిత

-మిగతా 2లో



## కాంగ్రెస్‌కు ఓటేయాలనే ఉత్సాహం
# ఎవరిలోనూ లేదు
### యూసుఫ్‌గూడలో సీఎం సన్మాన సభే ఇందుకు నిదర్శనం
### మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

హైదరాబాద్: 'రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు..నిన్న మొన్నటి వరకు గీతక్క, సీతక్క, సురేఖక్క సంతోషంగా ఉన్నారని భావించా.. సురేఖక్క సంతోషంగా లేరనే విషయం ఇటీవల వెల్లడైంది.. కాంగ్రెస్‌కు ఓటేయాలనే ఉత్సాహం ఎవరిలోనూ లేదు.. ఇందుకు యూసుఫ్‌గూడలో సినీ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం సన్మాన సభే నిదర్శన'మని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అక్కడ మూడోవంతు కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయన్నారు. తెలంగాణభవన్‌లో

-మిగతా 2లో





## కాంగ్రెస్ గెలిస్తే అరాచకాలకు ఊతం

### ప్రజలకు అండగా నిలిచేది భాజపానే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్ నీలగిరివార్త జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మజ్లిస్ బహిరంగంగా మద్దతిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధిస్తే ఐటీ రంగానికి కేంద్రంగా అభివృద్ధి సాధించిన కొత్త నగరం కూడా పాతబస్తీలా మారి పోతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

-మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వ్యూహం. మంత్రివర్గంలో మైనారిటీకి చోటు?

- మైనార్టీల మద్దతు కూడగట్టేందుకు ముమ్మర ప్రయత్నాలు
- మంత్రివర్గ విస్తరణలో అజారుద్దీన్‌కు అవకాశం
- మైనారిటీ వర్గానికి మంత్రి పదవి ఇవ్వడంతో ఉపఎన్నికపై ప్రభావం

చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నిక నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గణనీయంగా ఉన్నమైనారిటీఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి నియోజ కవర్గంలో గణనీయ సంఖ్యలో ఉన్న మైనారిటీ ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ వ్యూహం లో భాగంగా మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అజారుద్దీన్‌ను రాష్ట్ర మంత్రివర్గం లోకి తీసుకునే అవకాశం ఉందని

-మిగతా 2లో



## ప్రాణ ప్రతిష్ట చేసిన అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ - ఎన్.బలరామ్



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా బుధవారం సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షతన నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ సీ.ఎండీ ఏ.పీ.వి.ఎన్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ.పి.వి.ఎన్.శర్మ మాట్లాడుతు ప్రతి పనిలో ప్రక్రియలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని, లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఉంటుందని శర్మ అన్నారు. సింగరేణి సంస్థలో తను పనిచేసిన సమయంలో తీసుకువచ్చిన సంస్కరణల గురించి సంక్షిప్తంగా వివరించారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని, ఇప్పటికే కొన్ని విదేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు విస్తరించడం హర్షించదగిన విషయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతు 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణి సంస్థకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ అని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని అన్నారు. రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్ థర్మల్ పవర్

-మిగతా 2లో

## నిండా ముంచేసిన మొంథా తుపాన్

- దిశ మార్చుకుని.. రాష్ట్రంపై విరుచుకుపడిన మొంథా తుపాను
- ఉమ్మడి వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్‌లలో కుంభవృష్టి
- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో రికార్డు స్థాయిలో 41.2 సెం.మీ.
- నేడు పలు జిల్లాలకు రెడ్ ఎలర్ట్



హైదరాబాద్, నీలగిరివార్త: ఊహించని రీతిలో తీవ్ర తుపాను మొంథా తెలంగాణపై విరుచుకుపడింది. ఏకధాటి భారీ వర్షాలతో ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలను అతలాకుతలం చేసింది. చాలా జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు వదలకుండా వర్షం కురుస్తూనే ఉంది. వాగులు, ఊళ్లు ఒక్కటయ్యాయి. రహదారులు ఏరులయ్యాయి. కొన్ని జిల్లాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. ఇళ్లు, చెట్లు కూలిపోయాయి.

-మిగతా 2లో



## 1 నుంచి మారనున్న బ్యాంక్, క్రెడిట్ కార్డ్ రూల్స్..

నవంబర్‌లో ఆర్థికపరంగా కొన్ని ముఖ్యమైన మార్పులు రాబోతున్నాయి. కేంద్రం తీసుకొచ్చిన బ్యాంకింగ్ సవరణ చట్టం కారణంగా బ్యాంక్ ఖాతా నామినీలకు సంబంధించి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. వీటితో పాటు క్రెడిట్ కార్డ్ రూల్స్, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన కొన్ని డెడ్‌లైన్స్ కూడా ఈ నెలలోనే ముగియనున్నాయి. ఆ వివరాలు 02



## రేవంత్‌కు భారీషాక్ నవీన్ యాదవ్‌ను అనర్హుడిగా చేయాలని ఫిర్యాదు

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రెచ్చిపోతున్న కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ భారీ ఝలక్ ఇచ్చింది.అడ్డగోలు మాటలు హామీలను ఇస్తూ యథేచ్ఛగా ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘిస్తున్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై ప్రధాన ప్రతిపక్షం గులాబీ పార్టీ తీవ్ర నిర్ణయం తీసుకుంది. రేవంత్ రెడ్డి వ్యవహార శైలిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కోరింది.ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించిన రేవంత్ రెడ్డిపై హైదరాబాద్‌లో ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ పార్టీ బృందం ఫిర్యాదు చేసింది. అనంతరం ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ కీలక విషయాలు వెల్లడించారు.ఎన్నికల కోడ్‌ను రేవంత్ రెడ్డి ఉల్లంఘించారు. సుమోటోగా ఈ కేసును తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరాం అని తెలిపారు. ఎన్నికల హామీలు గుర్తించినట్లుగా సినీ కార్మికులకు

-మిగతా 2లో

# నిషేధిత భూములు కోటి ఎకరాలు?

మొదటి పేజీ తరువాయి

జాబితా కింద ప్రస్తుతం ఉన్న భూములతో పాటు కొత్తగా చేర్చే వాటితో సవరణ జాబితాను పక్కాగా ప్రకటించనున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో ఒక కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఇందులో వక్ఫ్, ఇనామ్, భూదాన్, ఎనిమీ, ఎవాక్యూ, అటవీ, అసైన్డ్, ఎండోమెంట్, నీటి పారుదల ప్రాజెక్టు, రోడ్ల కోస సేకరించిన, నివాసాల కోసం ఉపయోగిం చిన భూములు ఉండనున్నాయి. నవంబర్ నెల మొదటి వారంలో ఈ వివరాలను తెలంగాణ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ వెబ్ ఫోర్టల్‌లో అప్ లోడ్ చేయనున్నారు.

**భూముల రిజిస్ట్రేషన్ల పారదర్శకత, కచ్చితత్వం కోసం చర్యలు**

భూముల రిజిస్ట్రేషన్లలోపారదర్శకత కచ్చితత్వం కోసం చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు ఆగస్టు 25వ తేదీన రాష్ట్ర రెవెన్యూ శాఖను ఆదేశించింది. తొమ్మిది వారాల్లో నిషేధిత భూముల జాబితాను సరి చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపించాలని స్పష్టం చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ నిషేధిత భూముల జాబితాను వెంటనే రూపొం దించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ముగ్గురితో కమిటీని నియమించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించింది. ఈ కమిటీ ఛైర్మన్ గా చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) ఉండగా, రిటైర్డు జడ్జీ ఒకరు, మరొకరు సర్వే అండ్ సెటిల్ మెంట్ కమిషనర్ కార్యాలయం నుంచి కన్వీనర్ గా ఉన్నారు. వివాదాస్పద భూముల వివరాలపై వచ్చే అప్పీళ్లు, ఫిర్యాదులను ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణయం తీసుకున్నది. రెవెన్యూ శాఖ ఉత్తర్వుల మేరకు మండల తహశీల్దార్లు సమర్పించిన వివరాల ప్రకారం ప్రొహిబిటెడ్ ఆర్డర్ బుక్ (పీఓబీ) లో భూముల వివరాలు చేర్చారు. దీనిపై అభ్యంతరాలు స్వీకరించిన తరువాత, వాటిని పరిశీలించి తుది జాబితాను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది.

**రిజిస్ట్రేషన్ యాక్టులోని సెక్షన్ 22-ఏ ప్రకారం గెజిట్ నోటిఫికేషన్**

తెలంగాణ రిజిస్ట్రేషన్ యాక్టు లోని సెక్షన్ 22-ఏ ప్రకారం గెజిట్ నోటిఫికేషన్ ఇస్తారు. ఈ సెక్షన్ క్రింద ప్రకటిస్తే సదరు భూములపై క్రయ విక్రయాలు చేయడానికి అధికారులకు ఎలాంటి అధికారం ఉండదు.ఒక వేళ భూ భారతి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వెళ్లినా అక్కడా వీలు కాదు. వక్ఫ్, ఇనామ్, భూదాన్, ఎనిమీ, అటవీ, అసైన్డ్, ఎండోమెంట్, నీటి పారుదల ప్రాజెక్టు, రోడ్లు, నివాసాల కోసం సేకరించిన భూములు సుమారు 77 లక్షల ఎకరాల వరకు ఉన్నాయి. ఇవే కాకుండా మరో 18 లక్షల ఎకరాలు పట్టాదార్ పాస్ పుస్తకాలు లేని వ్యవసాయ భూములు ఉన్నాయి.

**నాలా భూములుగా మార్పు చేసినవి కూడా నిషేధిత జాబితాలోకి!**

వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతర భూములుగా (నాలా) మార్పు చేసిన 3 లక్షల ఎకరాలను కూడా నిషేధిత జాబితాలోకి చేర్చారు. ప్రస్తుతం తెలంగాణలో 2.5 కోట్ల ఎకరాలు ఉండగా ఇందులో 1.53 లక్షల ఎకరాల వరకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉన్నాయి. ఇవి పోను మిగతా ఒక కోటి ఎకరాల వరకు నిషేధిత భూముల జాబితాలో ఉండనున్నాయి. ఈ జాబితా ప్రకారం రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ప్రభుత్వ భూములకు పూర్తి రక్షణ ఉండనున్నట్లు ఆధికారులు అంటున్నారు.

**నిషేధిత భూముల జాబితాకు ఇప్పటికైనా మోక్షం కలిగేనా?**

అధికారపార్టీలోని రియల్ వ్యాపారులతో ప్రభుత్వ అధీనంలోని భూములు అన్యాక్రంతమైతున్న సంఘ టనలు అనేకమున్నాయి. ప్రభుత్వ భూములను సైతం పట్టాలుగా మార్పు చేసిన ఘనత రెవెన్యూ అధికా రులదే. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిషేధిత భూముల జాబితాను మరోసారి కోరుతున్నట్లు తెలుస్తోంది. గతం లో రెవెన్యూ చట్టాలకు విరుద్ధంగా భూ క్రయవిక్ర యాలు జరగడంతో ప్రభుత్వాలు అబాసుపాలైయింది. మరోసారి ప్రజల దృష్టిలో దోషిగా ఉండకుడదనే ఉద్దేశ్యంతో భూములను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటుంది. దీంతో ప్రభుత్వ భూములకు రక్షణ కానున్నట్లు తెలుస్తోంది.

**భూములవివరాలు వెబ్‌సైట్లో పోందుపరుస్తారా?లేక వదిలేస్తారా?**

రాష్ట్ర వ్యాప్తంగా నిషేధిత భూముల వివరాలను ప్రభుత్వం సేకరిస్తుంది. జిల్లాల నుంచి వివరాలను అధికారిక వెబ్‌సైట్లో పోందుపుస్తారా? లేక వదిలేస్తారా చూడాలి. తీసుకున్న నిషేధిత జాబితా వివరాలను స్టాంప్స్ ఆండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పోందుపర్చే అవకాశాలు ఉన్నాయి. పోందుపర్చినట్లే యితే ప్రభుత్వ భూముల వివరాలు అందుబాటులో ఉండనున్నాయి.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వ్యూహం. మంత్రివర్గంలో మైనారిటీకి చోటు?

మొదటి పేజీ తరువాయి



విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.

**మైనారిటీల మద్దతు కూడగట్టేందుకు ముమ్మర ప్రయత్నాలు**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నియోజకవర్గంలో మైనారిటీ వర్గానికి చెందిన ఓటర్ల సంఖ్య విజయాన్ని ప్రభావితం చేయగలిగే స్థాయిలో ఉంది. అందుకే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే పరోక్షంగా ఎంఐఎం మద్దతు కూడగట్టే దిశగా ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్ర నాయకత్వం ఈ ఉపఎన్నికలో మైనారిటీల సంపూర్ణ మద్దతు తమకే దక్కాలని భావిస్తోంది

**మంత్రివర్గ విస్తరణలో అజారుద్దీన్‌కు అవకాశం**

తాజా పరిణామాల ప్రకారం మైనారిటీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర మంత్రివర్గంలో ఒక స్థానాన్ని కేటాయించా లని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా ఎమ్మెల్సీ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే అది జూబ్లీహిల్స్‌లో మైనారిటీ ఓటర్లపై బలమైన సానుకూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. అందిన సమాచారం ప్రకారం ఈ నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు సూచిస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఎవ్వరి భద్రత కోసమో బండి ప్రకాష్ లొంగుబాటు?..





తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టులు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్న, బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లు లొంగిపోవడం వెనుక మాజీ మావోయిస్టులు, కోల్ బెల్ట్ అర్బన్ మావోయిస్టు మస్టర్ మైండ్స్ తమ బలవంతులం అని రుజువు చేసుకున్నారు. మా సిద్దాంతం ఓడిపోలేదు అని, మేము లొంగిపోలేదు అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు, మావోయిస్టులు అన్నదమ్ములు అన్న ముఖ్యమంత్రి మాటతో జనజీవన స్రవంతిలోకి ఇద్దరు వచ్చినట్లు ప్రసాద్ రావు తెలిపారు. మావోయిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి తిప్పరి తిరుపతినీ ఎన్నికైనట్లు తమ మద్దతు వారికే అని సాక్షాత్తు డీజీపీ ఎదుట ప్రకటించడం చూస్తే అర్థం చేసుకోవచ్చు రాష్ట్రంలో పరిస్థితి ఏమిటో. మావోయిస్టులు లొంగిపోవడం అందరు కోరుకుంటున్నారు వారు జనజీవన స్రవంతిలోకి రావాలని ప్రజలందరూ స్వాగతం పలకడం గొప్ప విషయం అదే మానవత్వపు నిలువుటద్దం. కానీ మావోయిస్టుల పేరు అడ్డుపెట్టుకుని గడిచిన ఇరవై సంవత్సరాలుగా జరిగిన ఆర్థిక, రాజకీయ, సామాజిక దోపిడీ గురించి మాట్లాడాల్సిన నాయకులు నిజాలను వెలుగులోకి తేవాల్సిన పోలీస్ శాఖలు మౌనం వహించడం తెలంగాణ ప్రజలకు మరోమారు నష్టం జరిగే అవకాశం ఉందని స్పష్టంగా కనిపిస్తుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెదేళ్ళ పాలనలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఏర్పడిన అసమానతలు, నిరుద్యోగం, పేదరికం, బలవన్మరణాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు పునాది రాళ్ళుగా మారడం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బలిదానాలు చేసిన వారి సంఖ్య కంటే రాష్ట్రం ఏర్పాటు నుండి 2023 వరకు రాష్ట్రంలో ఆత్మహత్యల పంట సాగు విస్తరణ విస్మయానికి గురి చేస్తుంది. రైతన్నల ఆత్మహత్యల కంటే విద్యార్థుల బలవన్మరణాలు రేటు ఎక్కువ అంటే అతిశయోక్తి కాదు. 2014లో రాష్ట్ర ఏర్పాటు కోసం 1200 మంది బలిదానాలు ఉన్నాయి అని అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన మొదట జాబితాలో 459 మంది అమరవీరులు ఉండగా మొత్తంగా త్యాగం చేసిన వ్యక్తుల సంఖ్య 1500కి పైగా ఉండవచ్చని బిన్నమైన అంచనాలు ఉన్నాయి. గడిచిన పదేళ్లలో ప్రతి ఏడాది 7000 నుండి 10000 వేలకి పైగా ఆత్మహత్యలు చేసుకోగా వారిలో పేదరికం నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యకు గురైన వారి సంఖ్య అందులో సగం కంటే అధికంగా ఉంటుంది. పేదరికం నిరుద్యోగం విలయతాండవాలకు ప్రభుత్వం మాత్రమే బాధ్యత అని కొద్దిపాటి చర్చతో విషయం పక్కదారి పట్టడం ఎవరి బ్రతుకు పోరాటంలో వారు బంధిగా ఉండిపోవడం ఈ బాధ్యత గల సమాజంలో సహజంగా కనిపిస్తుంది. అసలు పేదరికం నిరుద్యోగం బలవన్మరణాలకు మరో కారణం నక్సలిజం ఏ మావోయిజం అనేది విస్పోటమైన నిజం. విప్లవం పేరిట అడవి బాట పట్టిన వారి పేరుతో రాజకీయంగా ఆర్థికంగా బలపడి కోల్ బెల్ట్ మనుషుల మనుగడే ప్రశ్నార్థకంగా మార్చిన ఘనులు ప్రజల వ్యతిరేకత ముట్టగట్టుకున్న ఘనమైన చరిత్ర కలిగిన కోల్ బెల్ట్ కుహానా వ్యక్తులు కేసీఆర్ హయాంలో లబ్ధి పొంది తిరిగి నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో లబ్ధి పొందుతు ఉండటం ఇక్కడ విశేషం. అర్బన్ మావోయిస్టులుగా చలామణి అవుతున్న వారికి అండగా నిలిచిన నాటి కేసీఆర్ ప్రభుత్వం తీవ్ర అపకీర్తిని మూటగట్టుకోవడం నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే స్థాయిలో కోల్ బెల్ట్ అర్బన్ మావోయిస్టులకు ప్రాధాన్యత ఇవ్వడం చేస్తే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో కోల్ బెల్ట్ ప్రజలు మరణ శ్యాసనం రాస్తారేమో వేచిచూడాలి ?. సింగరేణిలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సికాస నాడు కార్మికుల హృదయాలను గెలుచుకోవడంలో ఎంతోమంది ఉద్యమ త్యాగం ఉంది. పెట్రోల్ దాడిలో నాస్పూర్ ప్రాంతంలో మృతి చెందిన రమాకాంత్, అశోక్ అలియాస్ మద్దిరెడ్డి సమ్మిరెడ్డి పేరు సింగరేణిలో శాశ్వతంగా ఉండిపోయింది. రెండు దశాబ్దాలుగా సికాస బాధ్యతలు నిర్వహిస్తున్న బండి ప్రకాష్ పేరుతో బెల్ట్ నుండి మొదలు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఇల్లీగల్ సెటిల్మెంట్స్ వెనుక మస్టర్ మైండ్స్ కోల్ బెల్ట్ వ్యక్తులు కావడం వారంతా రాజకీయ నాయకులను తోలుబొమ్మలుగా వాడుకోవడం బెల్ట్ వ్యాప్తంగా తెలిసిందే. సోనూ, అభయ్ అలియాస్ వేణుగోపాల్, ఆశన్న అలియాస్ వాసుదేవరావు మాదిరిగా బండి ప్రకాష్ తెలంగాణ రాష్ట్రంలో కాకుండా మరోచోట లొంగిపోతే కేంద్ర రాష్ట్ర ఇంటలిజెన్స్ వర్గాలకు అర్బన్ మావోయిస్టులు పుట్టుక పరిమాణం తెలిసి పతనం అవడం కాయం. అందుకు అవకాశం లేకుండా అర్బన్ మావోయిస్ట్ మాస్టర్ మైండ్స్ కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధుల అండతో ముందు జాగ్రత్తగా 12 రోజుల క్రితమే బండికి భద్రత భరోసాతో పాటు అభయ హస్తం ఇచ్చింది తెలంగాణ రాష్ట్ర హస్తం ప్రభుత్వం. బండి ప్రకాష్ లొంగుబాటు వెనుక నాడు కేసీఆర్ హయాంలో కావచ్చు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కావచ్చు భద్రత పొందుతుంది ఎవ్వరో బెల్ట్ ప్రజలకు తెలియదంటరా?..

**- జర్నలిస్ట్ అనిల్ భగత్**

# నిండా ముంచేసిన మొంథా తుపాన్

మొదటి పేజీ తరువాయి

కొన్ని చోట్ల గ్రామాలను వరద ముంచెత్తింది. మంగళవారం రాత్రి ఏపీలో తీరం దాటిన తుపాను.. అనూహ్యంగా తెలంగాణవైపు దిశ మార్చుకోవడంతో రాష్ట్రంలో జనజీవనం స్తంభించిపోయింది. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ తుపాను కోస్తాంధ్ర నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశాలవైపు వెళ్తుందని భావించారు. అందుకు భిన్నంగా బుధవారం ఉదయం తరువాత క్రమంగా దిశ మార్చుకుంది. ఉత్తరాంధ్ర, తెలంగాణ సరిహద్దుల మీదుగా దక్షిణ ఛత్తీస్‌గఢ్ వైపు కదులుతోంది. ఈ ప్రభావంతో కురిసిన వర్షాలకు హనుమకొండ, వరంగల్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, జనగామ, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట జిల్లాలు వణికిపోయాయి. బుధవారం సాయంత్రానికి కొంత బలహీనపడిన తుపాను వాయుగుండంగా మారింది. గురువారం సాయంత్రానికి వాయుగుండం పూర్తిగా బలహీనపడే అవకాశాలున్నట్లు అంచనా వేస్తున్నారు. వర్షాలకు పలు జిల్లాల్లో వరి వేలాది ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది. కోసిన చోట్ల పంట వరదకు కొట్టుకుపోయింది. పత్తి, మక్కలు నీట తడవడంతో రైతులు తేమశాతంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైళ్లు స్టేషన్లలో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పలు రైళ్లను దారి మళ్లించారు. బస్టాండ్లలోకి నీరు చేరడంతో చాలా జిల్లాల్లో బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగింది.

**తొమ్మిదిగంటలు..**

ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లు కురిసిన అత్యంత భారీ వర్షాల ధాటికి ఉమ్మడి వరంగల్ జిల్లా వణికిపోయింది. రాష్ట్రంలోనే అత్యధికంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో 41.2 సెం.మీ వర్షపాతం నమోదైంది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడలో 34.8 సెం.మీ కుంభవృష్టి కురిసింది. ఉదయం ఎనిమిది నుంచి రాత్రి 8 గంటల లోపు ఈ స్థాయి భారీ వర్షపాతం నమోదు కావడం రికార్డు. నెక్కొండ, సంగెం, ఖిలా వరంగల్, వర్ధన్నపేట, రాయపర్తి, వరంగల్, గీసుగొండ, చెన్నారావుపేట మండలాల్లో కుండపోత పోసింది. జనగామ జిల్లా పాలకుర్తి, నర్మెట్ట మండలాలతోపాటు హనుమకొండ జిల్లాలో వర్షాల ధాటికి జనజీవనం ఆగమాగం అయ్యింది. భీమదేవరపల్లి, హసన్‌పర్తి, దామెర మండలాల్లో పలు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి, డోర్నకల్, గార్ల మండలాలను వాన ముంచెత్తింది. గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు కాలనీలు, అండర్‌పాస్‌లు ఉన్న ప్రదేశాలు నీట మునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎంజీఎం ఆసుపత్రి, హనుమకొండ బస్టాండు ఆవరణలు నీట మునిగాయి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారంలోని ఓ కోళ్లఫారంలోకి వరద నీరు చేరడంతో సుమారు 5 వేల కోళ్లు మృతి చెందాయి. మొరిపిరాల శివారులోని లింగాలకుంటలో 15 గొర్రెలు గల్లంతయ్యాయి.

**నల్గొండపై వరద చుట్టుముట్టింది**

ఉమ్మడి నల్గొండ జిల్లాను వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు, అడ్డగూడూరు, ఆలేరు తదితర మండలాల్లో వాగులు ఉప్పొంగాయి. మూసీ ఉప్పొంగడంతో పలు మండలాల మధ్య రాకపోకలు నిలిచాయి. సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో పాఠశాలలను వరద చుట్టుముట్టింది. దేవరకొండ-కొమ్మెపల్లి ప్రాంతంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల నీట మునగడంతో నల్గొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఏఎస్పీ మౌనికలు తమ సిబ్బందితో స్వయంగా పాఠశాలకు వెళ్లి.. విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. కొండమల్లేపల్లితోపాటు గౌరికుంట తండాలో ఇళ్లలోకి వరద ముంచుకొచ్చింది. మూసీ ప్రాజెక్టుకు వరద చేరుతుండటంతో అధికారులు ఏడు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో కస్తూర్బా పాఠశాల జలదిగ్బంధమైంది. మద్దిరాలకు ద్విచక్ర వాహనంపై వస్తున్న కోట లక్ష్మీనారాయణ (49)పై చెట్టు కూలడంతో దుర్మరణం చెందారు. దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం తెల్‌దేవరపల్లి గ్రామంలో బుధవారం 18.58 సెం.మీ. గరిష్ఠ వర్షపాతం నమోదైంది.

**భయపెడుతున్న మున్నేరు**

ఖమ్మం జిల్లాలో ఆకేరు వాగులోంచి భారీగా వరద నీరు చేరటంతో ఖమ్మం నగరంలో మున్నేరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మున్నేరు నీటిమట్టం 19.20 అడుగులకు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమై పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం, ఏన్కూరు మండలం జన్నారం మధ్యనున్న రహదారి వంతెనపై ఉద్ధృతంగా ప్రవహించిన వాగును దాటుతుండగా.. ఓ డీసీఎం వాహనం కొట్టుకుపోయిం ది. డ్రైవర్ గల్లంతయ్యారు. అతడిని అశ్వారావుపేటకు చెందిన మురళి(30)గా గుర్తించారు.

**16 జిల్లాలకు వరద ముప్పు**

భారీ వర్షాలతో 16 జిల్లాలకు వరద ముప్పు పొంచి ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. గోదావరి పరీవాహకంలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, హనుమ కొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, వరంగల్, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, పెద్దపల్లి జిల్లాల్లో వాగులు, వంకల్లో ప్రవాహ ఉద్ధృతి పెరగనుంది. ప్రాజెక్టులు, చెరువులకు వరద పోటెత్తి వాటి దిగువ ప్రాంతాల్లో ముంపు ప్రమాదం పొంచి ఉంది.

**ఈ జిల్లాలకు రెడ్ ఎలర్ట్**

బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు ఆరు జిల్లాలకు రెడ్ ఎలర్ట్ ప్రకటించారు. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి.

# 1 నుంచి మారనున్న బ్యాంక్, క్రెడిట్ కార్డ్ రూల్స్..

మొదటి పేజీ తరువాయి

**నలుగురు నామినీలు**

బ్యాంకు ఖాతాలు, లాకర్లు ఉన్న వారికి ఇప్పటిదాకా ఒక్కరినే నామినీగా పేర్కొనే అవకాశం ఉండేది. ఇకపై నలుగురిని నామినీగా ఉంచే వీలుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీనివల్ల ఖాతాదారుడి మరణానంతరం డబ్బు విషయంలో వారసత్వ గొడవలు, చట్టపరమైన సమస్యలూ తగ్గుతాయి. నలుగురు నామినీల వల్ల లాభాల కోసం..

**ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్‌రూల్స్**

ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు వాడేవారికి అలర్ట్! ఎడ్యుకేషన్ ఫీజు చెల్లింపులు, వాలెట్ లోడింగ్‌కు సంబంధించి నవంబర్ 1 నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి రానున్నాయి. క్రెడ్, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ యాప్స్ ఉపయోగించి చేసే ఎడ్యుకేషన్ ఫీజు చెల్లింపులపై ఇకపై 1 శాతం ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీ వెబ్‌సైట్లు, పీఓఎస్ మెషీన్ల వద్ద చేసే చెల్లింపులకు ఈ ఫీజు వర్తించదు. వాలెట్‌లో రూ.వెయ్యికి మించి చేసే లావాదేవీలకు 1 శాతం ఫీజు వర్తిస్తుంది.

**యూపీఎస్ డెడ్‌లైన్**

నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ సిస్టమ్‌కు మారేందుకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన గడువు నవంబర్ 30తో ముగియనుంది. వాస్తవానికి సెప్టెంబర్ 30 వరకు మాత్రమే తొలుత ఈ గడువు ఇచ్చారు. దాన్ని మరో రెండు నెలలు పొడిగిస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది.

**లైఫ్ సర్టిఫికెట్**

పెన్షన్ పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు నవంబర్ 1 నుంచి 30లోపు లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. పెన్షన్ అందుకొనే వ్యక్తులు తాము జీవించి ఉన్నట్లు ఈ పత్రాన్ని సమర్పించాలి. ఏటా ఈ ప్రక్రియ కొనసాగుతుంది. 80 ఏళ్లు దాటిన వ్యక్తులకు అక్టోబర్ 1 నుంచే ఈ ప్రక్రియ ప్రారంభమైంది.

**సిలిండర్ ధర**

నవంబర్ 1న ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లోనూ మార్పు రానుంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు వీటి ధరలను సవరిస్తుంటాయి. అయితే, గత కొన్ని నెలలుగా గృహ వినియోగ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పూ లేనప్పటికీ.. వాణిజ్య సిలిండర్ ధరలో మాత్రం హెచ్చుతగ్గులు కనిపించాయి.

# రేవంత్‌కు భారీషాక్ నవీన్ యాదవ్‌ను అనర్హుడిగా చేయాలని ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

హామీలు ఇచ్చారని ఇది చట్టరీత్యా నేరం అని ప్రకటించారు. పెన్ డ్రైవ్‌లో ఎన్నికల కమిషన్‌కు అందించినట్లు చెప్పారు.

**స్టార్ క్యాంపయినర్ రేవంత్ రెడ్డిని తొలగించాలని కోరాం**

స్టార్ క్యాంపయినర్ రేవంత్ రెడ్డిని తొలగించాలని కోరాం. రాష్ట్ర పోలీసులు వద్దని కేంద్ర పోలీసులు కావాలని అడిగాం. సెంట్రల్ నుంచి ఒక అబ్జర్వర్‌తో పాటు, కేంద్ర బలగాలను కూడా ఇక్కడ తీసుకురావాలని భద్రతాపరంగా కోరామని మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఉప ఎన్నికలు జరిగితే కేంద్ర బలగాలను తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా కేంద్ర బలగాలు కావాలని ఎన్నికల కమిషన్ కోరినట్లు తెలిపారు.

**ఎన్నికలు పారదర్శకంగా జరగాలని ఫిర్యాదు చేసాం.మాజీమంత్రిగంగుల**

ఎన్నికలు పారదర్శకంగా జరగాలని ఎన్నికల కమిషన్ కోరినట్లు మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. రాష్ట్ర పోలీసుల మీద నమ్మకం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా రాష్ట్ర పోలీసులు పని చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భయభ్రాంతులకు గురిచేసి బెదిరిస్తున్నారని చెప్పారు. వెంటనే అతడిని అనర్హుడిగా గుర్తించాలని ఎన్నికల కమిషన్ కోరినట్లు గంగుల కమలాకర్ వివరించారు.

**నగరం నడిబొడ్డున జరిగే ఎన్నికల్లో చంపుతామని నవీన్ బెదిరింపులు**

హైదరాబాద్ నడిబొడ్డున జరుగుతున్న ఎన్నికల్లో చంపేస్తామని నవీన్ యాదవ్ బెదిరిస్తున్నా ఇప్పటివరకు ఎన్నికల కమిషన్, పోలీసులు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఏ పార్టీకి మద్దతు లేకుండా ఎన్నికల కమిషన్ సజావుగా ఎన్నికలు జరగాలని జరిపించాలని కోరినట్లు మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

# ప్రాణ ప్రతిష్ట చేసిన అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ

మొదటి పేజీ తరువాయి

ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ జరుపుతోందని అన్నారు. ఈ విధంగా బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ సంస్థగా విస్తరిస్తుందని తెలిపారు. సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, పలువురు అధికారులు ఏపీవీఎన్ శర్మ సేవలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను ఘనంగా సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ అధికారి బి వెంకన్న వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జీఎం కో ఆర్డినేషన్ టి.శ్రీనివాస్, వీడియో కాన్ఫరెన్స్ లో పలువురు జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

# ఏ ఒక్క అవకాశాన్ని వదలని సీఎం రేవంత్

**ఇప్పటికే పార్టీ పరంగా మంత్రులకు, కీలక నేతలకు బాధ్యతలువివిధ సామాజిక వర్గాల నేతలతో ముఖ్యమంత్రి భేటీ!సీఎం రేవంత్ రెడ్డితో కమ్మ సంఘాల నాయకుల భేటీ!కార్మిక సంఘాలు ఏర్పాటు చేసినసినీ కార్మికులపై సీఎం వరాల జల్లు**

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచించడమే కాకుండా వాటిని అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.ఇప్పటికే నవీన్ యాదవ్ గెలుపు కోసం పలువురు మంత్రులు, కాంగ్రెస్ ముఖ్య నేతలు జూబ్లీహిల్స్‌లో ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా రెండువిడతలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇదిలాఉంటే, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పెట్టుకున్న రేవంత్ రెడ్డి తనకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదలుకోవడం లేదు.

**ఇప్పటికే పార్టీ పరంగా మంత్రులకు, కీలక నేతలకు బాధ్యతలు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో సినీ కార్మికుల ఓట్లను రాబట్టుకునేందుకు ప్రణాళిక రచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణానగర్, వెంకటగిరి, రహ్మత్‌నగర్, యూసుఫ్‌గూడ, శ్రీనగర్ కాలనీ, బోరబండ తదితర ప్రాంతాలలో సినీ కార్మికులు ఎక్కువగా ఉన్నారు. ఈ క్రమంలోనే సినీ కార్మికుల ఓట్లపై పక్కా వ్యూహం తో రేవంత్ ముందుకు వెళ్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం సినీ కార్మికు సంఘాలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేదికగా సినీ కార్మికులపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు.

**కార్మిక సంఘాలు ఏర్పాటు చేసిన సినీ కార్మికులపై సీఎం వరాల జల్లు**

సినీ కార్మికుల కోసం వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం తరఫున రూ.10 కోట్లు డిపాజిట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించారు. సినిమాలకు టికెట్ల రేట్లు పెంచుకునేందుకు ప్రభుత్వం జీవో ఇవ్వాలంటే అలా వచ్చే ఆదాయంలో 20 శాతం వాటా కార్మికుల వెల్ఫేర్‌కు ఇవ్వాల్సిందేనని అన్నారు. కృష్ణా నగర్‌లో స్థలం చూస్తే... మంచి స్కూల్ ఏర్పాటు చేసి సినీ కార్మికుల పిల్లలకు ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తామని హామీ



ఇచ్చారు.

**సీఎం రేవంత్ రెడ్డితో కమ్మ సంఘాల నాయకుల భేటీ!**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డిని మంగళవారం రాత్రి కమ్మ సంఘాల నాయకులు, ప్రతినిధులు కలిశారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు. అయితే ఈ భేటీ మర్యాదపూర్వకం గానే సాగిందని అమీర్ పేట్ మైత్రీ వనంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహ ఏర్పాటు, నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కమ్మ సామాజిక వర్గం నేతలు కోరారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. అయితే ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్ధతు ప్రకటించినట్టుగా కూడా వెల్లడించాయి.అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలోనే కమ్మ సామాజిక వర్గం నాయకులతో ఈ సమావేశం ప్రత్యేకంగా నిర్వహించినట్టుగా తెలుస్తోంది. ఎందుకంటే దివంగత మాగంటి కుటుంబం కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా నియోజకవర్గం లోని కమ్మ సామాజికవర్గం ఓట్లను గంపగుత్తగా రాబట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఈ క్రమంలోనే ఆ పార్టీకి చెందిన కమ్మ సామాజికవర్గం నేతలను రంగంలోకి దించింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి కూడా కమ్మ సామాజికవర్గం తమ వైపు తిప్పుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే నియోజకవర్గంలో ఆ సామాజికవర్గానికి చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కమ్మ సామాజికవర్గం ఓట్లను రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే ప్రస్తుతం కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ (కమ్మ సామాజిక వర్గం) కూడా నవీన్ యాదవ్ గెలుపు కోసం కమ్మ ఓటర్ల మద్దతు కూటగట్టేందుకు తెరవెనక ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ వర్గం ఓటర్లను తమవైపుకు తిప్పుకోవడంలో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి తాజాగా కమ్మ సామాజిక వర్గం నాయకులతో సమావేశమయ్యారు. ఇలా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం అందుబాటులో ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదలుకోకూడదని సీఎం రేవంత్ భావిస్తున్నట్టుగా తెలుస్తోంది.

## ప్రభుత్వ హత్యనా..? టీచర్ల హత్యనా..?

**వంగర పీవీ నరసింహారావు రెసిడెన్షియల్ పాఠశాలలో**

**శ్రీవర్షిత ఆత్మహత్య పై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్29:

భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పీవీ నరసింహారావు రెసిడెన్షియల్ పాఠశాలలో ఇటీవలే ఉరేసుకొని మృతి చెందిన విద్యార్థిని వర్షిత మరణం చుట్టూ తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారుల చేత సమగ్ర విచారణ జరపాలని శ్రీవర్షిత మరణించిన రోజున డ్యూటీలో ఉన్న ప్రిన్సిపాల్ మరియు టీచర్లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ బుధవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వర్షిత తండ్రి తిరుపతి డార్మెంటు రూమ్‌ను స్వయంగా పరిశీలించి నా కూతురు ఉరేసుకున్న చోట తాడును కట్టుకునే ఎత్తు నాకే అందడం లేదు ఆమెకి ఎలా సాధ్యమైంది అని నా కూతురును చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని శ్రీ వర్షిత తండ్రి తిరుపతి అన్నటువంటి విషయాన్ని ఉన్న అధికారులు పరిగణంలోకి తీసుకోవాలని తెలిపారు. ఇది సాధారణ ఆత్మహత్య కాదు వర్షిత మరణం వెనుక దాగి ఉన్న అఘాయిత్యం ఉందని అన్నారు ఇది ప్రభుత్వ హత్యనా? లేక టీచర్ల చేత జరిగిన హత్యనా? ప్రజలకు సమాజానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఇంత పెద్ద దుర్ఘటన జరిగినా స్థానిక ప్రజాప్రతినిధులు పరామర్శించకపోవడం తీవ్రంగా ఖండించారు. శ్రీ వర్షితకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ మరియు కో-ఇన్చార్జ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు శనిగరం వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుముల రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు



## మండిపడ్డ కార్మిక సంఘాల నాయకులు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి కార్మికుడు తాళ్ల రమేష్ మృతి తీరనిలోటు అని కార్మిక సంఘాల నాయకులు సలేంద్ర సత్యనారాయణ, మేడిపల్లి సంపత్ లు అన్నారు. స్థానిక ఏరియా వర్క్ షాప్ లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న తాళ్ల రమేష్ అనారోగ్యంతో రామక్రిష్ణ పూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రికి పంపించారని అన్నారు. సింగరేణి ఆసుపత్రిలలో సరైన వైద్య సదుపాయాలు లేక కార్మికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వైద్యం కోసం కరీంనగర్, హైదరాబాద్ వంటి నగరాలకు పంపడం ఆనవాయితీగా మారింది అని అన్నారు. కార్మికుల వైద్యం కోసం కోట్లాది రూపాయలు వేచిస్తున్న సింగరేణి సంస్థ సింగరేణి ఆసుపత్రిలలో సదుపాయాలు మెరుగు పరచుకోవడంలో వైఫల్యం చెందింది అని అన్నారు. హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రిలకు పంపితే అక్కడ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా రమేష్ మృతి చెందినట్లు అనారోగ్యంతో ఉన్న రమేష్ సమస్య పట్ల కొత్తగూడెం చీఫ్ మెడికల్ అధికారి బాధ్యత లేకుండా నడుచుకోవడం కనిపిస్తుందని అన్నారు. సింగరేణి వైద్యులు, కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులు పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని అన్నారు. భీమందుల సుదర్శన్, శర్మ, ముల్కల వెంకటేశ్వర్లు, దేవి భూమయ్యా, ఈశ్వర్, రాజేశ్వరరావు, శ్రీనివాస్, దినేష్, బట్టు రాజకుమార్, లక్ష్మణ్, ఇప్ప సమ్మయ్యలు మృతదేహం వద్ద నివాళులు అర్పించారు.





## మానుకోట, డోర్నకల్, వరంగల్ రైల్వే స్టేషన్లలో నీటమునిగిన రైలు పట్టాలు





**" ఎక్కడికక్కడే నిలిచిపోయి పలు రైళ్లు.. మరికొన్ని రైళ్ల దారి మళ్లింపు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తుపాను మొంథా ప్రభావంతో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్ జిల్లాల్లో అతిభారీ వర్షాలు నమోద య్యాయి. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెంటీమీటర్ల వర్షంపాతం నమోదు కాగా, ఆ తర్వాత వరంగల్ జిల్లా కాపుల కనపర్తిలో 25.23,వర్షం రెడ్లవాడలో 24.63, వర్షం 23.48, వర్షం 22.8, సెంటీమీటర్ల వర్షం కురిసింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో 21.8, జనగామ జిల్లా గూడురులో 23.58, మహబూబాబాద్ జిల్లా ఇనగుర్తిలో 19.23, కరీంనగర్ జిల్లా బోర్నపల్లిలో 17.58, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్లో 16.45, యాదాద్రి జిల్లా ఆత్మకూరులో 16.23 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో హన్మకొండ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్లో రైల్వేస్టేషన్లోకి భారీగా వరద నీరు చేరింది. పట్టాలపైకి భారీగా వరద చేరడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు రెండు అడుగుల మేర నీరు నిలిచిపోయింది. రైల్వేట్రాక్పై నీరు నిలిచి పోవడంతో గోల్కొండ ఎక్స్ప్రెస్ను నిలిపి వేశారు. ప్రయాణికులను బస్సుల్లో పంపించివేస్తున్నారు. మరోవైపు మహబూ బాబాద్ రైల్వే స్టేషన్లో కృష్ణా ఎక్స్ప్రెస్ ఐదు గంటల పాటు నిలిచిపోయింది. రైలు పట్టాలపై నీరు తగ్గకపోవడం వరంగల్కు తిప్పిపంపి.. రైలును దారి మళ్లించారు. గుండ్రాతిమడుగు నుంచి వరంగల్కు కోణార్క్ ఎక్స్ప్రెస్ను తిప్పి పంపారు. ప్రయా ణికులకు ఆహార పానియాలను పోలీ సులు, స్వచ్ఛంద సంస్థలు అందిం చాయి. మానవతా సహాయం అందించిన పోలీసులను డీజీపీ అభినందించారు. ఇదిలా ఉండగా.. డోర్నకల్ రైల్వేస్టేషన్ను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.రైల్వే స్టేషన్లో నుంచి వరద నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. కురవి మండలం గుండ్రాతిమడుగు పెద్ద చెరువుకు బుంగ పడడంతో కట్ట కుంగి పోయింది. పాకాల చెరువు 3 9ంతో గార్ల, మద్దివంచ, రామపురం గ్రామాలకు రాహుకలు నిలిచిపోయాయి. వట్టివాగు ఉధృతంగ రైల్వే స్టేషన్లో నుంచి వరద నీటిని తొలగించేందుకు చర్యలు చేప ట్టాల ని అధికారులను ఆదేశించారు. కురవి మండలం గుండ్రాతిమడుగు పెద్ద చెరువుకు బుంగ పడడంతో కట్ట కుంగిపోయింది. పాకాల



చెరువు పొంగ డంతో గార్ల, మద్దివంచ, రామపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వట్టివాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కేసముద్రం-గూడురు మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాలకు హన్మకొండ బస్టేషన్లోకి భారీగా వరద నీరు చేరింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ఉప ముఖ్యమంత్రిని భట్టి విక్రమార్క ని కలసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఇటీవల కలికోట సూరమ్మ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ నిర్మాణ భూ సేకరణ 35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలపాగ నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులు వారికి ప్రభుత్వ విప్ వివరించడం జరిగింది ఇచట తదితరులు పాల్గొన్నారు



## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్**

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్29:



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా రాత్రి నుండి ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని అనేక గ్రామాల్లో పత్తి వరి మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి శ్రమించి ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన పంట నోటి కాడికి వచ్చే సమయానికి నీటి పాలవుతుంది దేశానికి అన్నం పెట్టే రైతన్న ఈరోజు అన్నమో రామచంద్రా అని ఏడ్చే రోజు వచ్చింది తక్షణ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలను సర్వే చేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. అలాగే ఐకెపి సెంటర్లు ఓపెనింగ్ చేశారు కానీ మిల్లులు అలర్ట్ చేయలేదు కాబట్టి మిల్లులు అలర్ట్ చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నాము అలాగే యాసంగి పంటలకు బోనస్ ఇవ్వలేదు బోనస్ మీద స్పష్టమైన ప్రకటన చేయాలని ఈ సందర్భంగా భాస్కర్ కోరారు.

# కార్తీక వనబోజనాలకు రావాలని మంత్రి సురేఖకు ఆహ్వానం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నవంబర్ 16న జరుగనున్న ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల కార్తీక వన భోజనాలకు ముఖ్య అతిథులుగా రావాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించినట్లు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం హనుమకొండ రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించినట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక వనభోజనాల సమ్మేళనానికి తప్పకుండా హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.కృష్ణమాచార్యులు రచించిన ఆచార్య నాగార్జున విశ్వబ్రహ్మ,విశ్వ శిల్పి రామప్ప గ్రంథాలను మంత్రికి అందించారు.మంత్రిని కలిసిన వారిలో సంఘ రాష్ట్ర కార్యదర్శి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,హనుమకొండ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగ సోమేశ్వరాచారి,రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు వీరన్న తదితరులు ఉన్నారు.



# బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన బీసీ జేఏసీ సమావేశంలో ఈ నెల 18న జరిగిన బీసీ జేఏసీ బంద్ విజయంలో సమిష్టి కృషి ఉందని అన్నారు.ఈ బంద్ విజయం స్ఫూర్తితో త్వరలో నిరంతర కార్యాచరణ ని రూపొందిస్తున్నామని కామారెడ్డి గడ్డ నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లని చట్టబద్ధంగా 9వ షెడ్యూల్ లో చేర్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిసస్తామని అన్నారు.అగ్రవర్ణ అహంకారుల కుట్రల్ని తిప్పికొట్టే విదంగా,బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా కృషి చేస్తామని అన్నారు.అఖిలపక్ష రాజకీయ పార్టీలు చట్టసభల్లో బీసీ ల రిజర్వేషన్లు కు మద్దతు తెలిపిన నేపథ్యంలో, రిజర్వేషన్లు చట్టబద్ధంగా అయ్యే విధంగా పార్లమెంట్ లో ఆమోదం తెలిపి,9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా ఉద్యమాన్ని చెయాలని అన్నారు.స్థానిక సంస్థల నుండి అసెంబ్లీ,పార్లమెంట్ వరకు అదే విధంగా విద్యా,ఉద్యోగ రంగాలలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నీల నాగరాజు,సాప శివరాములు,కుంబాల లక్ష్మణ్ యాదవ్,ఎంజీ వేణు గోపాల్ గౌడ్,గణేష్ నాయక్,క్యాతం సిద్ధరాములు,వెంకట్ గౌడ్,మర్కంటి భూమన్న,చింతల శంకర్,రాజన్న,నర్సింలు,బాజ లలిత,కొత్తపల్లి మల్లన్న,మంజుల,అరుణ్,విట్టల్,రాజీవ్,రాజేందర్,హఫీజ్,శ్రీనివాస్,సాయికృష్ణ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# పాడైపోయిన పాల పదార్థాలతో ప్రజారోగ్యానికి ముప్పు

**కరీంనగర్ డైరీపై వినియోగదారుల ఆగ్రహం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో ఉన్న కరీంనగర్ డైరీ సంస్థలో పాడైపోయి బూజు పట్టిన దూద్ పేడ ను విక్రయిస్తున్న ఘటన కలకలం రేపుతోంది. సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఈ డైరీ విక్రయశాఖలో తాను కొనుగోలు చేసిన దూద్ పేడ బూజు పట్టి పాడైపోయిందని వినియోగదారుడు సంటి రాజేందర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ కోరగా, అక్కడి సిబ్బంది సరైన సమాధానం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ప్రజారోగ్యాన్ని తాకట్టు పెట్టి, ఆహార భద్రతా చట్టాలను తుంగలో తొక్కుతున్న కరీంనగర్ డైరీ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు వెంటనే స్పందించాలి అని వినియోగదారులు డిమాండ్ చేశారు. బూజు పట్టిన పాల పదార్థాలను ప్రజలకు అమ్మడం అంటే ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్టే అంటూ బాధిత వినియోగదారులు జింక శ్రీధర్ సోయాబ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.




# తుపాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి. ఎంపీపీ బాక. ఈశ్వరి

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త (ప్రతినిధి)**



మొంథా తుపాను ప్రభావంతో నిరాశ్రయులైన గిరిజన కుటుంబాలకు ప్రభు త్వం ఆదుకోవాలని ఎంపీపీ ఈశ్వరి డిమాండ్ చేశారు. తుపాను ప్రభావంతో మండల వ్యాప్తంగా గిరిజన కుటుంబాల నివాస గృహాలు నేలమట్టమయ్యాన్నారు. గృహాలను మంజూరు చేసి బాధిత కుటుంబాలకు సొంతింటి సకారం చేసుకునేలా చర్యలు తీసుకోవా లన్నారు. వర్షాలతో పంటలు దెబ్బతిని గిరిజనులు నష్టపో యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# రక్తదాన శిబిరానికి జిల్లాలో భారీ స్పందన

**- అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయం, యెల్లారెడ్డి, బాన్స్ వాడ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహణ.**

**- స్వయంగా రక్తదానం చేసి సిబ్బందికి, యువతకు ఆదర్శంగా నిలిచిన జిల్లా ఎస్పీ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం / పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల"లో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో బుధవారం (29. 10.2025) కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఎస్పీ శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేయడం జరిగింది. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఏల్లారెడ్డి సబ్‌డివిజన్ మరియు బాన్స్‌వాడ సబ్‌డివిజన్‌లలో కూడా రక్తదాన శిబిరాలు నిర్వహించబడ్డాయి.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ**

విధినిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు నిర్వహిస్తున్నాం. నాతో పాటు అధికారులు, సిబ్బంది మాత్రమే కాకుండా, కామారెడ్డి జిల్లా ప్రజలు, విద్యార్థులు, వివిధ సంఘాల యువకులు, స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. కామారెడ్డి జిల్లా కార్యాలయంతో పాటు బాన్స్ వాడ సబ్‌డివిజన్, ఏల్లారెడ్డి సబ్‌డివిజన్‌లలో కలిపి మొత్తం 195 యూనిట్ల రక్తం సేకరించబడింది అని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి. మీరు ఇచ్చే ఈ రక్తం ఆపదలో ఉన్న అనేక మంది ప్రాణాలను కాపాడుతుంది. కృత్రిమంగా తయారు చేయ లేనిది మరియు అపారమైన విలువైనది కనుక రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి," అని ఎస్పీ అన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరఫున ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొని అమర వీరులకు నిజమైన నివాళులు అర్పించారు. రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన 195 యూనిట్ల రక్తం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ కు అందజేయబడింది. ఈ రక్తదాన శిబిరంలో జిల్లా అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి తో పాటు ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, కాలేజీ యజమానులు, పలు కాలేజీల ప్రిన్సిపాళ్లు, యువకులు, ఆటో డ్రైవర్లు మరియు వివిధ సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఏల్లారెడ్డి సబ్‌డివిజన్ మరియు బాన్స్ వాడ సబ్‌డివిజన్‌లలో కూడా ప్రజలు, యువకులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు మరియు వివిధ సంఘాల సభ్యులు సమాన ఉత్సాహంతో రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని, పోలీసు అమరవీరుల త్యాగాలకు నివాళులు అర్పించారు.



# వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సేవలపై బీజేపీ నేతల హర్షం

**రాజకీయాలు ఎన్నికల వరకే అభివృద్ధి చేయడమే మాపార్టీ సిద్ధాంతం**

**సిఎస్ఆర్ నిధులతో కోటి రూపాయల పరికరాలు ప్రభుత్వ ఆసుపత్రికి అందజేత**

**కేంద్ర మంత్రి ఒడి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపిన నేతలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సేవలపై బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ సహకారంతో కోటి రూపాయల సిఎస్ఆర్ నిధులనుంచి ఆసుపత్రికి వివిధ పరికరాలను అందించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు వాటిని పరిశీలించి మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని ప్రజలకు అభివృద్ధి చేయడమే మా బీజేపీ పార్టీ సిద్ధాంతమని వారు వ్యాఖ్యానించారు ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన వివిధ పరికరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దీనికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాపల్లి శ్రీధర్ అల్లాడి రమేష్ సిరికొండ శ్రీనివాస్, రేగుల సంతోష్ బాబు తో పాటు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వరి కోతలు మొదలు పెట్టని రైతులు మూడు రోజులు వాయిదా వేసుకోవాలి**

**కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చూసుకోవాలి**

**ప్రాజెక్టులు పరిసర ప్రాంతాల్లో అధికారులు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి**

**ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఈఈ పీఆర్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎగువ మానేరు, మధ్య మానేరు, మూల వాగు మానేరు వాగు తదితర పరిసర ప్రాంతాల్లోకి రైతులు, ప్రజలు వెళ్లకుండా నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలోని కాజ్వేలు, కల్వర్టల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే తమ సిబ్బందితో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. బ్రిడ్జిలు, రహదారులు ఏమైనా దెబ్బతింటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కావాల్సిన మరమ్మతులు చేయాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు ఆయా శాఖల అధికారులు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా వరి కోతలు మొదలు పెట్టిన రైతులు మరో మూడు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు. ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా చూడాలని, ఏమైనా నష్టం జరిగితే జిల్లా అధికారులు దృష్టికీ తీసుకురావాలని సూచించారు.వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని ఎంపీడీవోలు, ఎంపీఓలు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని, నీరు నిలవకుండా నిల్వ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధులపై



అవగాహన కల్పించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ సాధనకై రాజీనామా చేసిన నేతల్లా రిజర్వేషన్లకై రాష్ట్ర ఎంపీలు మూకుమ్మడిగా రాజీనామ చేస్తేనే

**కేంద్రం దిగోచ్చి రిజర్వేషన్లు బీసీ రిజర్వేషన్ ఆమోదిస్తుంది బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీసీలకు స్థానిక ఎన్నికల్లో విద్య ఉపాధి ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ఉభయ సభల్లో మార్చ్ 17 న ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వ ఆమోధంకై పంపిన బిల్ నెంబర్ 3,4 లకు సంబంధించిన రెండు బిల్లుల ఊసే లేదు,ప్రస్తావనే లేదు,పార్లమెంటులో బిల్లుల ప్రవేశం లేదు,వాటిపై చర్చ లేకపోవడం పట్ల బీసీలకు సంబంధించిన రిజర్వేషన్ల అమలులో ఏమాత్రం జాతీయ పార్టీలకు చిత్త శుద్ధి లేదనేది స్పష్టంగా అగుపడుతుందని పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తన ఆవేదనను వ్యక్తం చేశారు పార్లమెంటును స్తంభింప జే యాలని,అవసరమైతే బీసీ జేఏసీ నేతలతో ఢిల్లీని దిగ్భందించాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు ఉభయ సభల్లో ఏకగ్రీవంగా బీసీ బిల్లులను ఆమోదించిన జాతీయ పార్టీలు,పార్లమెంట్లో ఆమోదించుటకేందుకు వెనుకడుగు వేస్తున్నారనీ,రాష్ట్రంలో ఒక తీరు,కేంద్రంలో మరో తీరు ప్రవర్థించడం అవకాశవాద రాజకీయాలకు నిధర్శణమవుతుందని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై రాజీనామ చేసిన నేతల్లా,రాష్ట్ర జాతీయ ఎంపీలు 16 మంది మూకుమ్మడిగా రాజీనామ చేస్తే,మైనారిటీలో ఉన్న మోదీ సర్కార్ దెబ్బకు దిగివచ్చి,బీసీ బిల్లుల ఆమోదం తెలుపడం ఖాయమని,చట్టబద్ధంగా , శాస్త్రీయంగా, షెడ్యూల్ 9లో చేర్చుతుందని, రిజర్వేషన్ల అమలుకు రాజీనామా చేసిన ఎంపీలకు ప్రజలు బ్రహ్మరథం పట్టి,బీసీ బిడ్డలు మెజారిటీతో మళ్ళీ గెలిపిస్తారని నరేందర్ అన్నారు.ఇంకను కేంద్రం బీసీ బిల్లుల ఆమోదంలో నిర్లక్షం చేస్తే,త్వరలో జరుగనున్న పార్లమెంటు సమావేశాల్లో ఎంపీలు ప్రశ్నకుంటే,రాష్ట్ర జాతీయ ఎంపీల ఇండ్లు ముట్టదించడం ఖాయమని నరేందర్ అన్నారు.

# కాంట్రాక్టు మరియు వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

### సిఐటియు. మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం. జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య డిమాండ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈనెల 25. 26 తారీకులలో సిఐటియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాల్గవ మహా సభలు చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో జీడిమెట్ల ప్రాంతానికి చెందిన పారిశ్రామిక హమాలీ సంఘం నాయకులు ఈ దేవ దానం ను జిల్లా ఉపాధ్యక్షులుగా పసుల అంజయ్యను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కీలుకానీ లక్ష్మణ్ అధ్యక్షతన షాపూర్ నగర్ కార్యాలయంలో దేవదానం, పసుల అంజయ్య ను సన్మానించడం జరిగిందని అనంతరం దేవదానం మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఏ కార్మికుడికి అన్యాయం జరిగిన సిఐటియు ఆధ్వర్యంలో న్యాయం జరిగే వరకూ పోరాడుతామని గతంలో కూడా చాలా మంది యాజమాన్యాలు పనిచేయించుకొని వేతనాలు ఇవ్వకుండా కార్మికులను విధుల నుండి తొలగిస్తే సిఐటియు ఆధ్వర్యంలో ఆ కార్మికులకు వేతనాలు ఇప్పించడం జరిగిందని, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో యాజమాన్యాలు. వలస కార్మికులను పర్మినెంట్ కార్మికులు గా కాకుండా కాంట్రాక్టు కార్మికుల పేరుతోటి రోజుకు 12 నుండి 16 గంటల వరకు శ్రమ దోపిడీ చేస్తున్నారని కనీస వేతనాలు అమలు చేయకుండా కనీసం ఈఎస్ఐ.




పిఎఫ్. సౌకర్యం కల్పించకుండా విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినప్పుడు. వైద్యం చేపించకుండా గాలికొదిలేస్తున్నారని. అదే అదునుగా జీడిమెట్ల ప్రాంతంలో కొంత మంది కార్మిక నాయకుల ముసుగులో ప్రమాదాలు జరిగిన కార్మికులకు నష్టపరిహారాల సెటిల్మెంట్లలో కార్మికులకు అన్యాయం చేస్తూ, వాళ్లకు మాత్రం న్యాయం చేసుకుంటున్నారని అన్నారు అసంఘటిత రంగంలో పనిచేసే హమాలి. భవన నిర్మాణ. రమణారంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కీలుకాని లక్ష్మణ్.కే శీను. డి కరుణాకర్ శ్రీశైలం. వీరేష్ తదితరులు పాల్గొన్నారు .

# పెండింగ్ బిల్లుల విడుదల కొరకు పోరాటం

### ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పి.శ్రీపాల్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులకు మరియు పి ఆర్ సి విషయంలో పోరాటం నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కుత్బుల్లాపూర్ మండలంలో సాయి ఫంక్షన్ హాల్ లో పిఆర్టియు మండల అధ్యక్షులు ఎస్.సుభాష్ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధ్యాయులు డి.భగవంతు రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు.సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు పెట్టు నిబంధనను రద్దు చేసేందుకు న్యాయపోరాటం చేస్తున్నట్లు తెలిపారు.జీపీఫ్,ట్సగిలి లకు సంబంధించిన మనం దాచుకున్న డబ్బులను సరైన సమయంలో ఇవ్వకపోవడం దారుణమని సి.ఆర్.టి.టి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ విచారం వ్యక్తం చేశారు.ఎంఎల్సి ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమానికి సిద్ధమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుల ప్రధాన కార్యదర్శులు వై.రామేశ్వర్ గౌడ్,సిహెచ్ ఆనంద్ రెడ్డి,ఏ.ఎం.ఓ రవీందర్ రాజు,జిహెచ్ఎంఏ అధ్యక్షులు రామ్ రెడ్డి,కుత్బుల్లాపూర్ మండల ఎంఈఓ జెమినీ



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి వివాహ వేడుకల్లో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి గారు, ఓబీసీ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చిరంజీవి, సెల్ అధ్యక్షుడు మహేష్, పంగా శ్రీనివాసరావు, సత్య ప్రసాద్ పాల్గొన్నారు.



# చిన్నారి మౌనిక హాఫ్ శారీవేడుక లో పాల్గొన్న ప్రముఖులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ,మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ తో కలిసి,మియాపూర్ జేపీ నగర్ నివాసి సునీత స్వగృహ శ్రీను కుటుంబం ఆహ్వానం మేరకు హాఫ్ సారీ ఫంక్షన్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారి మౌనిక కు ఆశీర్వచనాలు అందించి, శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాజిద్ భాయ్, వంశీ, ప్రవీణ్, కామినేని వాసు,రత్నాచారి, నాగసాయి, వినోద్ ఇతరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 10 కోట్ల విలువైన పార్క్ స్థలాన్ని రక్షించి, ఫెన్సింగ్ వేసిన హైడ్రా

### హైడ్రా అధికారులకు అనుకూలంగా ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**




నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 93, నిజాంపేట్ ,బృందావన్ కాలనీ నందు 20 గుంటల స్థలం పార్కుగా పేర్కొంటూ 2020లో కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు అభివృద్ధి చేయకపోవడం వల్ల కబ్జాదారులు రెండు నెలల కిందట ఆక్రమించుకోవడానికి ప్రయత్న పై కాలనీవాసులు ఆకుల సతీష్ టీం అడ్డు కోవడం, హైడ్రాధికారుల ఒత్తిడి మేరకు ఫిర్యాదు ప్రకారం బాచుపల్లి పోలీస్లు కేసు నమోదు చేయడమే కాకుండా, రెండు నెలల్లోనే పార్కు సంబంధించిన ఆర్డీవో కలెక్టర్ ని కలిసి ఫిర్యాదు మేరకు డిఐ సర్వే పూర్తి చేసి పార్కు ప్రభుత్వ స్థలంగా గుర్తించి స్కెచ్ ప్లాన్ ఇవ్వడం దాని సంబంధించిన అన్ని పత్రాలతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ నీ కలిసి మెమొరుండం ఇవ్వడంతో హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చిన విధంగా ఈ రోజు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సార్ ఉత్తర్వుల మేరకు సీఐ నరేష్ ఆధ్వర్యంలో పార్క్ స్థలానికి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ భూమిని బోర్డు పెట్టడం పై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేయడం కాకుండా, హైడ్రా అధికారులకు అనుకూలంగా ధన్యవాదాలు తెలుపుతూ స్లొగన్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ఇప్పటికైనా పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయడానికి మున్సిపల్ కమిషనర్ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసి ప్రజా వినియోగం లోకి తేవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అరుణ్ రావు, చంద్రశేఖర్ , కమేశ్వర్ రావు ,మురళీధర్ రావు , సతీష్ ,శరత్ కుమార్ ,సుదీంద్ర వేర్మా , ఎస్.కమేశ్వర రావు ,సైలజా , కుసుమ ,స్వాతి , కృష్ణ కుమార్ ,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# సీనియర్ జర్నలిస్టు సీఆర్ నాయుడు మృతి

### టీడబ్ల్యూజేఎఫ్,జీహెచ్ జే సొసైటీల సంతాపం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులు చెరుకూరి రంగయ్య నాయుడు బుధవారం ఉదయం లో మృతి చెందారు. ఆయన వయసు 82 సంవత్సరాలు.ఆయనకు భార్య జాన్సీలక్ష్మి, కూతురు హిమబిందు ఉన్నారు. పత్రికా రంగంలో ఐదు దశాబ్దాల పాటు పనిచేసిన ఆయన అందరికీ సిఆర్ నాయుడుగా సుపరిచితులు. యాభై ఏళ్ల పాటు ఆయన యూఎన్ ఐ, ఈనాడు,ఉదయం, వార్త తదితర ప్రధాన తెలుగు పత్రికల్లో పని చేశారు. ఆ తర్వాత అనేక చిన్న, మధ్య తరహా పత్రికల్లో కూడా పని చేశారు. కొంతకాలంగా ఆయన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొద్దిరోజులు ఆసుపత్రిలో చికిత్స పొందారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఇంట్లో తుదిశ్వాస విడిచారు. పత్రికా రంగంలో ఇన్నేళ్ళు జర్నలిస్టుగా పని చేసినా తాను ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం పొందలేకపోయాననే బాధను రంగయ్య నాయుడు చాలా సార్లు బాధపడేవారు. 2008లో ఆయన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీలో సభ్యులుగా చేరారు. రంగయ్య నాయుడు బౌతిక కాయానికి గురువారం ఉదయం పటాన్ చెరు రామచంద్రాపురంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. సీఆర్ నాయుడు మృతికి టీడబ్ల్యూజేఎఫ సంతాపంసీనియర్ జర్నలిస్టు సి.రంగయ్య నాయుడు మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రంగయ్య నాయుడు మృతికి ఆయన సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఐదు దశాబ్దాలుగా పత్రికారంగంలో ఆయన అందించిన అక్షర సేవలు మరువలేనివని పేర్కొంటూ నివాళులర్పించారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ ధర్నా

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బహదూర్‌పల్లి ఎక్స్‌రోడ్డు వద్ద ఎస్ఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అక్టోబర్ 30న జరగనున్న రాష్ట్రవ్యాప్త %ాఖీ×% బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి భగత్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. మొత్తం 8000 కోట్లు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం గతం లో చేసిన హామీ మేరకు 1200 కోట్లు దసరా సందర్భంగా 300 కోట్లు, దీపావళి సందర్భంగా మరో 300 కోట్లు, నవంబర్ మొదటి వారం నాటికి 600 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించినా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా కాలేజీలకు అందలేదని అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసం అని ఆయన తీవ్రంగా విమర్శించారు.అలాగే ప్రభుత్వం తక్షణమే ఉత్తర్వులు జారీ చేసి, యూజీ, పీజీ, ప్రొఫెషనల్, లా, బీటెక్ తదితర అన్ని కాలేజీలు విద్యార్థుల నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్ సంబంధం లేకుండా సర్టిఫికేట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమస్య పరిష్కారం కానట్లయితే, ఎస్ఎఫ్ఐ మెడ్చల్ జిల్లా భవిష్యత్తులో మరింత భారీ స్థాయిలో ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాయి, అర్షద్, రోహిత్, సమీర్, షైభాజ్ తదితరులు పాల్గొన్నారు.




# అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కట్టెకోల గోపినాధన్ గౌడ్

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కట్టెకోల గోపినాధన్ గౌడ్ ని నియమిస్తూ రాష్ట్ర సంఘం అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కట్టెకోల గోపినాధన్ గౌడ్ .మాట్లాడుతూ ... గ్రామీణ ప్రాంతం లోని గౌడ కులస్తులను అందరిని ఐక్యం చేసి సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, గౌడ హక్కుల గురించి పోరాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం గౌడ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు చిత్తలూరి పద్మజా గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు నందగిరి ఆంజనేయులు గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, పండాల దశరథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావు ను మహేష్ కుమార్ గౌడ్ , మధుయాష్కి గౌడ్ గార్ల పరామర్శ

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారిని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారితో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పరామర్శించారు. హరీష్ రావు గారి తండ్రి సత్యనారాయణరావు మంగళవారం మరణించిన నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం వారు.. కోకాపేట క్రిన్స్ విల్లాస్ లోని హరీష్ రావు గారి నివాసానికి వెళ్లి సత్యనారాయణ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరీష్ రావు గారిని పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.



# టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ సన్మానించారు

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

హయత్ నగర్ గ్రామ బొడ్రాయి ఉత్సవ సమితి ప్రతినిధులు బుధవారం ఉదయం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గారిని కలిశారు. బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు సహకారం అందించిన మధుయాష్కి గారిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ ప్రతినిధులందరినీ మధుయాష్కి అభినందించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి కన్వీనర్ కళ్లెం రవీందర్ రెడ్డి , కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి , ప్రతినిధులు నక్క దర్శన్ గౌడ్, ప్రభాకర్ గౌడ్ , తాటి చెట్టు సునీల్ గౌడ్ , సిహెచ్ రమేష్, గజ్జి భాస్కర్ యాదవ్ , వెంకటేష్ గౌడ్ , శంకర్ రెడ్డి , బెన్నూరు సేలు , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సి.ఎం నివాసంలో ప్రత్యేక సమావేశం పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా నగరంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కమ్మ సంఘం నాయకుల సమావేశం ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సందర్భంగా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , కరివేద వెంకటేశ్వరరావు తో కలిసి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సమావేశం, ప్రజా సంక్షేమం పట్ల దృఢమైన కట్టుబాటుతో కూడిన నాయకత్వం, దృష్టి , ప్రేరణాత్మక క్షణంగా నిలిచింది అని ఉదయ్ కిరణ్ తెలిపారు. సమావేశంలో, అమీర్‌పేట్ మైత్రి వనంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు విగ్రహ ప్రతిష్ట, నామినేటెడ్ పదవుల్లో తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం కల్పించాలన్న అంశాలపై చర్చ జరిగింది.అదే సందర్భంలో, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, పార్టీ నేతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు , పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ , కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేశ్ , చలసాని వెంకటేశ్వరావు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వి చౌదరి, సీనియర్ నాయకులు ముళ్ళ సత్యనారాయణ,కమ్మ సంఘం ప్రతినిధులు బొడ్డు రవిశంకర్,ప్రసాద్,కలగరా శ్రీను,కండెపనేని రత్నాకర్ వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రముఖ సామాజిక నాయకులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా

**ప్రభుత్వ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**తెలంగాణ రాష్ట్ర శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



మొంథా తుఫాను ప్రభావంతో వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ .అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తమ తమ పరిధిలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందు బాటులో ఉండాలి.ముఖ్యంగా పోలీసు, రెవి న్యూ, విద్యుత్, సాగునీటి శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం తీసుకుని అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలి.లో కాజ్ వే లు, కల్వర్టులు, చెరువు అలుగుల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలి, అవసరమైన చోట్ల సిబ్బందిని కాపలాగా నియమించాలి. వర్షాలు తగ్గే వరకు ప్రజలు తమ ఇళ్ళలోనే ఉండాలి, బయటకు రాకండి. అత్యవసరమైతే, తగు జాగ్రత్తలతో ప్రయాణాలు చేయండి.చెరువులు, వాగులు, నీటి వనరుల సమీపానికి వెళ్ళవద్దు. కరంటు స్తంభాలను తాకవద్దు. వర్షాలకు సాగులో ఉన్న పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతినకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వ అధికారులు మీకు 24 గంటలు అందుబాటులో ఉంటారు, సహాయం అవసరమైన ప్రజలు వెంటనే స్థానిక ప్రభుత్వ అధికారులను సంప్రదించండి.

## మొంథా తుపాను ఎఫెక్ట్ తెలంగాణపైనా

**ప్రజల అప్రమత్తతే శ్రీరామరక్ష**

**చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మొంథా తీరం దాటి.. ఉత్తర వాయువ్యం దిశగా తెలంగాణపై ఈరోజు ప్రభావం చూప నుందని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. భారీ వర్షం, ఈదురు గాలులు ఉన్నందున్న రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు, బస్సులు, రైళ్లు రద్దు చేశారని భీమ్ భరత్ తెలిపారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయక చర్యలకు సిద్ధంగా ఉందని చెప్పారుఅవసరమైతేనే బయటకు రావాలని... లోతట్టు ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులు అందుబాటులో ఉండాలని కోరారు.విద్యుత్, మున్సిపల్, పోలీస్ సహా ఇతర విభాగాల అధికారులతో మాట్లాడి... మొంథా గండం గట్టెక్కే వరకు సిబ్బందిని అందు బాటులో ఉంచాలని కోరారు. ఆంధ్రాకు వెళ్లే వారు ప్రయాణాలు వాయిదా వేసుకో వాలని... రైతులు సైతం విద్యుత్ శాఖ అధికారుల సూచనలు పాటించాలని భీమ్ భరత్ తెలిపారు. పామెన భీమ్ భరత్ చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

## మొంథా' తుఫాన్ నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



నవాబుపేట్ మండలానికి చెందిన గ్రామా లలోని ప్రజలు అందరూ మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి.ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకూడదు, ఇనుప విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగల పొంగిపొర్లుతున్న వాగులను కాలువలను దాటే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు గ్రామ ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండా లి.రోడ్లపై ప్రయాణించే వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలి. గ్రామీణ ప్రాంతాలలో చెరువులు, కుంటలు, వాగులు వంటి నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేవరకు ప్రజలు తమ భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా ఉంచుకోవాలని సూచన.

# భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి..

**అత్యవసరం ఐతే తప్ప ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి...**

**పి ఏ సి చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్ర మత్త ంగా ఉండాలని , వర్షాల వల్ల ఎటువంటి సమస్యలు ఎదురైన మా దృష్టికి తీసుకు రావలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.వాతావరణ శాఖ సూచన ల మెరకు అప్రమత్తంగా ఉండాలని,మొంథా తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా భారీ వర్షాల కారణంగా, ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దు అని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని , ఎటువంటి ఇబ్బందులు కలిగిన, (ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ ,మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన , వెంటనే సంబంధిత అధికా రులకు గాని, మాకు గాని, మా కార్యాల యంకు గాని సంప్రదించ వల్సిందిగా మనవి అని తెలియచేసిన పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచే సారు. కార్పొరేటర్లు, ప్రజా ప్రతిని ధులు, నాయకులు ప్రజలకు అందు బాటు లో ఉండలని కాలనీ వాసులకు జిహె చ్ఎంసి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని,అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జిహెచ్ఎంసి అధికారులు ,హైడ్రా సిబ్బంది, మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని , అధికారు లందరు క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని , ప్రజలు అభద్రత కు లోను కాకుండా ధైర్యంగా ఉండాలని, వర్షాలు పడుతున్న సమయంలో ఇంటి నుండి బయటకి రాకుండా ఉండలని తప్పని పరిస్థితుల్లో బయటకి వస్తే తగు జాగ్రత్తలు తీసు కోవాలని అదేవిధంగా అధికారులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోత ట్టు ప్రాంతాలు ,నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని,అన్ని రకాల చర్యలు తీసు కోవాలని, ప్రజలకు నిత్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ,ఎక్కడ ఏ సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చూడాలని అధికారులకు తెలియచేసారు, అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగినది. నిత్యం అందుబాటులో ఉంటానని ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని ,మా కార్యాలయం దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, అదేవిధంగా భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తగు చర్యలు తీసుకోవాలని పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచేసారు .

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్, ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ సభ్యులు..

**మియాపూర్ నీలగిరి వార్త..**



మియాపూర్ 108 డివిజన్ పరిధిలోని జెపి నగర్ లో నివాసం ఉంటున్న శ్రీను శ్రీలక్ష్మి దంపతుల ఏకైక పుత్రిక చిరంజీవి మౌనిక పుష్పాలంకరణ వేడుక సందర్భంగా వారి ఆహ్వానం మేరకు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్ ఫౌండేషన్ టీం సభ్యులు కలిసి ఈ కార్యక్రమం కు హాజరై చిన్నారి మౌనిక కు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమం లో మియాపూర్ 108 డివిజన్ నుండి మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ ప్రసాద్ ,భాష, ఎం ఆర్ కే చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, పెద్దబాబు, తులసి , తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి గిద్ద గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ కమిటీ ఎన్నిక

**గ్రామ అధ్యక్షులుగా బక్కాని రామచందర్**

**నవాబుపేట్ మండల టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**

**శాంతి కుమార్ ఆధ్వర్యంలో**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నవాబుపేట్ మండలం చిట్టిగిద్ద గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా బక్కని రామచందర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేవెళ్ల జయపాల్ రెడ్డి, అయ్యగాల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బ్యాగరీ అనంతయ్య, కార్యదర్శులుగా మర్మారి రమేష్, తరుణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా దాసరి సందీప్, అధికార ప్రతినిధిగా అయ్యగాల నవీన్ ,యువజన విభాగం అధ్యక్షుల దాసరి ప్రదీప్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బక్కని శ్రీకాంత్, బిసి సెల్ అధ్యక్షులుగా ప్రశాంత్ , మైనారిటీ సెల్ అధ్యక్షులుగా ఆసిఫ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ చిటిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా కార్యాచరణ ఉంటుందని ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ఎండగాడుతూ గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిటిగిద్ద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి , జెడ్పిటిసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నవాబుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సిల్వరీ గోవర్ధన్ ,విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం మండల నాయకులు శేఖర్, రాము తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రత్యామ్నయంగా పాఠశాల నిర్వాహణ

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త (ప్రతినిధి)**

వంతార్ల గ్రామంలో పాఠశాల భవనం నేలమట్టమైందని, ప్రత్యామ్నయంగా తరగతుల నిర్వాహణకు కొనసాగించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి-2 గెన్ను తెలిపారు. మొంథా తుపాను ప్రభావంతో బుధవారం ఉదయం పాఠశాల భవనం నేలమట్టమైన ఘటనను ఆయన పనరిశీలించారు. ఆ గ్రామస్థులతో మాట్లాడ్లారు. చిన్నారుల విద్యా ప్రగతికి ప్రత్యామ్నయంగా తరగతుల నిర్వాహణకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. నూతన పాఠశాల భవనాన్ని కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదికను అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.



## బాచుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి లో ఆగం పండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి గార్లతో కలిసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో దూసక గిరి, కాసాని మహేష్ ముదిరాజ్, కేశం నరేష్, రాపోలు బాలు, నవీన్, రాజేష్, మహమ్మద్ షకీల్, నందిగామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా

**ప్రభుత్వ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**తెలంగాణ రాష్ట్ర శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



మొంథా తుఫాను ప్రభావంతో వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ .అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తమ తమ పరిధిలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందు బాటులో ఉండాలి.ముఖ్యంగా పోలీసు, రెవి న్యూ, విద్యుత్, సాగునీటి శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం తీసుకుని అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలి.లో కాజ్ వే లు, కల్వర్టులు, చెరువు అలుగుల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలి, అవసరమైన చోట్ల సిబ్బందిని కాపలాగా నియమించాలి. వర్షాలు తగ్గే వరకు ప్రజలు తమ ఇళ్ళలోనే ఉండాలి, బయటకు రాకండి. అత్యవసరమైతే, తగు జాగ్రత్తలతో ప్రయాణాలు చేయండి.చెరువులు, వాగులు, నీటి వనరుల సమీపానికి వెళ్ళవద్దు. కరంటు స్తంభాలను తాకవద్దు. వర్షాలకు సాగులో ఉన్న పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతినకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వ అధికారులు మీకు 24 గంటలు అందుబాటులో ఉంటారు, సహాయం అవసరమైన ప్రజలు వెంటనే స్థానిక ప్రభుత్వ అధికారులను సంప్రదించండి.

## భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలి

**ఎస్సై బి ప్రవీణ్ కుమార్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**అక్టోబర్ 29**



మునగాల:మెంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై,బి ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు.బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ, ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని చెప్పారు. రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయా ణించవద్దన్నారు.గ్రామాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతాల్లో ఉండవద్దని కొందరు యువకులు చెరువులు వాగుల్లో ఈతకు, చేపలు పట్టేందుకు వెళ్లవద్దని సూచించారు.ముఖ్యంగా గొర్రెల కాపర్లు చాలా జాగ్రత్తగా ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చెట్ల కింద ఉండరాదని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో సహాయం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్100 ద్వారా పోలీసులకు సంప్రదించాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు.మూడురోజులపాటు వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలను చెరువుల వద్దకు పంపవద్దని, గ్రామాల్లో ఇండ్ల వద్ద కరెంటు వైర్లకు తాకవద్దని గుర్తు చేశారు.

# భారీగా నష్టం, ఆందోళనలో అన్నదాతలు

**భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక**
**కోత దశకు చేరిన వరి పంట పంట నాశనమవుతుందని రైతన్నల గుబులుప్రభుత్వమే పరిహారమందించి ఆదుకోవాలని వేడుకోలు**

నీలగిరి వార్త పాలకీడు

మొంథా తుఫాన్ పాలకీడు మండల వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది.మండల పరిధిలో గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు వరిపైరు నేలకొరిగింది. రైతుల కష్టాన్ని మట్టిపాలు చేసింది. కోతదశలో ఉన్న పంటలను నీటి ముంచడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే చెల్లించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. గతవారం రోజులుగా పొడి వాతావరణం ఉండడంతో రైతులు కోత పనులను ప్రారంభించారు. అకాల నర్షాలు వరిని తడిసిముద్దచేశాయి. తేమ ఎక్కువగా ఉండటంతో నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని వ్యవసాయాధి కారులు చెబుతున్నారు. మండలంలోని పాలకీడు, అలింగాపురం, జానపహాడ్, గుడుగుంట్లపాలెం, తదితర గ్రామాల్లో, వరిపొలాలు నీటిలో మునిగాయి.ఒక్క నెల రోజులు ఐతే పంట చేతికొచ్చే టైం లో మూడు నెలల కష్టానికి వచ్చిన పంట ఇప్పుడు కండ్లముందే పాడవుతు ఒదేమో నన్న భయంతో వెంటాడుతోంది. వర్షాలు ఇలాగే కురిస్తే నష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం



చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో మండలంలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేయించి పరిహారం అందించాలని, బాధిత రైతులను ఆదుకోవాలని రైతు సంఘ నాయకులు కోరుతున్నారు

## మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్ చంద్ర పవార్

నీలగిరి వార్త / నల్గొండ జిల్లా బ్యూరో/ అక్టోబర్ 29

బుధవారం భారీ వర్షాల నేపథ్యంలో దేవరకొండ డివిజన్లో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించారు.దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామంలో ఉన్న షెడ్యూల్ తెగల బాలుర హాస్టల్లోకి వర్షపు నీరు చేరడం పట్ల విద్యార్థుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంగళవారం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తు ఉండడం, కొమ్మే పల్లి ఎస్ టి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు ప్రహరీ లేకపోవడం ,లోతట్టు ప్రాంతంలో ఉండడం వంటి కారణాల వల్ల హాస్టల్లోకి నీరు ప్రవేశించిందని తెలిపారు. అయితే విద్యార్థులు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారంతో విద్యార్థులను పక్కనే ఉన్న బీసీ హాస్టల్ లోకి తరలించామని చెప్పారు. ఎస్ టి రెసిడెన్షియల్ పాఠశాలలోని 500 మంది విద్యార్థులను, 26 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అందరిని అక్కడికి తరలించినట్లు ఆమె వెల్లడించారు. కొమ్మపల్లి పాఠశాల లోతట్టు ప్రాంతంలో ఉండడం, డిండి వాగు పక్కనే ఉండడం వల్ల నిరంతర వర్షం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చిందని, భవిష్యత్తులో ఇలా కాకుండా శాశ్వత పరిష్కారాన్ని కనుగొంటామని ఆమె వెల్లడించారు.మొంథా తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా బుధవారం పాఠశాలలు, అంగ న్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లో లెవెల్ కాజ్ వేలు, పొంగి ప్రవహించే రో డ్లు, బ్రిడ్జిలపై, వాగులు, వంకలు దాట వద్దని కోరారు. అలాగే నీటి పరివాహక ప్రాంతాల్లోకి, చేపలు పట్టేందుకు,బట్టలు



ఉతికేందుకు వెళ్లవద్దని, పశువులను పొలాలవైపు తీసుకు వెళ్లవద్దని ఆమె కోరారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా కొమ్మేపల్లి లో ఉన్న ఎస్టి వెల్ఫేర్ రెసి డెన్షియల్ పాఠశాలలోకి పోలాల నుండి నీరు రావడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలిగిందని, రెండు, మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నాయన్న హెచ్చరికల నేప థ్యంలో విద్యార్థులందరినీ అదనపు ఎస్పీ, సిఐ ల సహకారంతో వారి ఆధ్వర్యంలో ఫోర్స్ ఏర్పాటు చేసి విద్యార్థులందరిని సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగిందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం పర్శ తండా వద్ద వర్ష పరిస్థితిని పరిశీలించారు. వర్షపు నీరు ఉదృతంగా వచ్చి తాండా చెరువులో చేరడం, ఒకవేళ చెరువుకు గండి పడితే తక్షణమే చేపట్టాల్సిన చర్యలపై ఆమె అధికారులతో మాట్లాడారు.

## సిజెఐ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా పరిగణించాలి

**నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన జయప్రదం చేయాలి**
**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

నవంబర్ 1వ తేదీన హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవా య్ పై సుప్రీంకోర్టులో జరిగిన దాడికి నిరసనగా జరిగే దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధ వారం నాడు సూర్యాపేట జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది డపుకు మల్లయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మా దిగ మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ మహా రాష్ట్రలోని మహర్ కులంలో జన్మించాడని, ఆయన ఎంతో కష్టపడి న్యాయవాద వృత్తిని చేపట్టారని అంచలంచెలుగా ఎదుగుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన పదవి బాధ్యతలు చేపట్టారని అటువంటి వ్యక్తిపై ధర్మం పేరుతో దాడి చేయడం అమానుషమని అన్నారు. విశ్వాసాల పేరుతో ధర్మం ముసుగులో న్యాయమూర్తి పై దాడి చేస్తే చట్టపరిధిలోకి రాదా అని ఆయన ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని అన్ని రాజకీయ పక్షాలు ఖండించాయి తప్ప ఏ ఒక్కరు కూడా నిరసన కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద, మండల కేంద్రాలలో నిరసనలు చేపట్టామని అన్నారు. చట్ట ప్రకారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేయాలని కానీ ఎటువంటి కేసులు నమోదు కాలేదని ఇది చాలా విచారకర మని ఆయన చెప్పారు. ఇటువంటి సంఘటన జరిగినప్పుడు పోలీసులు వెంటనే చట్టప్రకారం చర్యలు తీసుకో వాలని అన్నారు. జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎందుకు పరిగణలోకి తీసుకో లేదని ప్రశ్నించారు. జస్టిస్ గవాయ్ పై దాడిని దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా తాము భావిస్తున్నామని, భారత




రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిం చాలని ఎమ్మార్పీఎస్ పిలుపునిస్తుం దని ఆయన అన్నారు. ధర్మం గురించి ప్రశ్నించే అధికారం సిజెఐ కి లేదా అని ప్రశ్నించారు. గతంలో అయోధ్య కేసు విషయంలో శ్రీ రాముడు అయోధ్యలో నివసించాడు అనడానికి ఆధారాలు వున్నా యా అని న్యాయమూర్తి ప్రశ్నించారని, ఆయనపై దాడి జరగలేదని తెలిపారు. పార్లమెంటు కన్న భారత రాజ్యాంగం గొప్పదని, రాజ్యాంగ మౌళిక సూత్రాలను పార్లమెంటు మార్చలేదని తెలిపారు. నవంబర్ 1 హైదరాబాదులో జరిగే దళి తుల మహా ప్రదర్శన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజా సంఘాలు, ఉద్యమ కారులు, న్యాయవాదులు పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సూర్యాపేట అధ్య క్షులు కొంపెల్లి లింగయ్య, సుంకరబోయిన రాజు, దావుల వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసి క్యూటర్ షఫివుల్లా, ఫరిదుద్దీన్, నూకల సుదర్శన్ రెడ్డి, వసంత సత్యనారాయణ పిళ్లై, మీసాల శ్రీనివాస్, మందుల శ్రీనివాస్, ఎమ్మార్పీస్ ఎంఎస్పి జిల్లా ఇంఛార్జ బచ్చలకూరి వెంకటేశ్వర్లు, సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, రెబల్ శ్రీను, ఎర్ర వీరస్వామి, చింత వినయ్ బాబు, ఏపూరి రాజు, కొండపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బారీ వర్షంలో కొండమల్లేపల్లి ఎస్ ఐ అజ్మీరా రమేష్ సేవలు అభినందనీయం

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో కొండమల్లేపల్లి లోని పలు ప్రాం తాలు జలదిగ్బంధంలో చిక్కుకు న్నాయి. అలాంటి సమయంలో పోలీసులు అంటేనే కొంతమంది అదో విధంగా భావిస్తారు. కానీ శాంతి భద్రతల పర్యవేక్షణలో బిజీ జీవితాలను గడుపుతూ సమాజంలో పోలీ సులు పాత్ర చాలా ముఖ్యమైనది. ఒకవైపు తమ కుటుంబాన్ని చూసు కుంటూ, ప్రజ లకు రక్షణ కల్పిస్తున్నారు. అక్రమాలపై ఉక్కుపాదం మోపుతూ రాత్రి, పగలు అనక సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలు పణంగా పెట్టి శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు. ఖాకీలంటే కఠినమైన మనసే కాదు, మంచి మనస్సు కూడా కలిగిన వారమని నిరూపించిన కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీర రమేష్ గారు.కొండమల్లేపల్లి మండలంలో భారీ వర్షాలు సైతం లెక్కచే యకుండా ప్రజల శ్రేయస్సు కోసం గత రెండు రోజుల నుండి గ్రామపంచాయతీ, రెవెన్యూ, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సహ కారం అన్ని శాఖల అధికారుల సమ న్వ యంతో కొండమల్లేపల్లి పట్టణంతో పాటు, గౌరుకుంట తండా, బాపూజీ నగర్, ఉప్పవాగు, దోనియాల, చిన్న అడిశర్లపల్లి తదితర గ్రామాలలో భారీ వర్షాలతో ప్రజ లు ఇబ్బందులు పడుతుంటే ప్రజలకు మూ గజీవులకు ఇబ్బందులు తలెత్తకుండా తన సాహసోపేత నిర్ణయాలతో ప్రజల ప్రాణా లకు, ఆస్తులకు ఇబ్బందులు రాకుండా భారీ వర్షాలతో వచ్చిన నీళ్లను తాను తడుస్తూ దగ్గర ఉండి తగు సూచనలు చేస్తూ భారీ వర్షాలతో వచ్చిన నీళ్లను దోనియాల చెరువులోకి మళ్ళించి భారీ ప్రమాదం నుండి ప్రజలను కాపాడారు. గత పది ఏళ్ల తర్వాత నిండిన నల్లకుంట నిండి ప్రమాద స్థాయికి చేరుకుందని గ్రహించి అకస్మాత్తుగా నల్లకుంట తెగితే చాలా ప్రాణ ఆస్తి నష్టం జరుగుతుందని భావించిన ఎస్ఐ అజ్మీర రమేష్ గారు రంగంలోకి దిగి నల్లకుంట నీళ్లను అలుగుద్వారా బయటికి పంపించారు. అదేవిధంగా తాత్కాలికంగా బైపాస్ నుండి కుంటలోకి నీళ్లు రాకుండా బైపాస్ ద్వారా చెరువులోకి వెళ్లేటట్టు మార్గం సుగమమం చేశారు. దీంతో చుట్టుపక్కల ప్రజలు ప్రాణాలు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఐ అజ్మీర రమేష్ విరోచత ధైర్యసహసాలకు ప్రజలు ముక్తకంఠంతో అభినందిస్తూ ఎస్




ఐ గారి సాహసోపేత నిర్ణయాలకు అభి నందిస్తున్నారు. ఇలాంటి ముందుచూపు, ప్రజల భద్రతపై ప్రత్యేక చొరవ చూపిన రియల్ హీరోగా ఎస్ఐ అజ్మీరా రమేష్ గారిని ప్రజలు కీర్తిస్తున్నారు.

## మొంథా" తుఫాను కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరి వార్త/ నల్గొండ జిల్లా బ్యూరో/ అక్టోబర్ 29

అత్యవసరమైతే తప్ప ఇల్లు వదిలి బయటకు రావద్దు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలి. ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ స్తంభాలు,విద్యుత్ వైర్ల చెంతకు వెళ్లవద్దు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పడిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ప్రజలు ఎవరు ఇళ్లల్లో ఉండకుండా సురక్షిత ప్రదేశాలలో ఉండాలి. "మొంథా" తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం జిల్లాలోని పాఠశాలలు,అంగన్వాడీలకు స్థానిక సెలవు. భారీ వర్షాల పై జిల్లా కలెక్టరేట్ లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ ఏర్పాటు. వర్షాల కు సంబంధించి టోల్ ఫ్రీ నంబర్ 18004251442 కు సంప్రదించవచ్చు -



## మొంథాతుఫాన్ కు నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

**సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులకు బచ్చలకూర స్వరాజ్యం**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 29

మునగాల: గత రెండు రోజులుగా కురుస్తున్న మెంథాతుఫాన్ తాకిడికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నేలమర్రి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంటలపరిశీలించిన అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పత్తి, వరి పంటలను ప్రభుత్వ ఉన్నతాధికారులు పంటలను పరిశీలన చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు రైతులు ఇప్పటికే పత్తి పంటకు వరి పంటకు ఎకరానికి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి కోతకాయ దశలో ఉండగా తుఫాన్ తీవ్రత రూపం దాల్చడంతో తీవ్రమైన పంట నష్టాన్ని చవి చూడవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇట్టి విషయంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు చోరవ తీసుకుని రైతులను ఆదుకోవాలని పంటల నష్టపోయిన నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని రైతులపై అప్పుల భారం పడకుండా చూడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మామిడి గోపయ్య,జడిగల సైదులు, సంజీవ్ తదితరులు పాలుగోన్నారు.



## రోడ్డు వేశారు బ్రిడ్జి మర్చిపోయారు గత ఐదు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి

**కలకోవ,జగన్నాధపురం, గ్రామాల రహదారికి తక్షణమే బ్రిడ్జి మంజూరుచేయాలి**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 29

మునగాల: మండల పరిధిలోని కలకోవ, జగన్నాధపురం, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు దొంగరి సైదులు, జెట్టి అనిత.గ్రామపంచాయతీ సిబ్బంది.కలుకోవ మరియు జగన్నాధపురం, గ్రామాల నుండి మునగాల వెళ్ళుటకు బ్రిడ్జి లేకపోవడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరద ఉధృతికి, తీవ్ర ఇబ్బందులు పాలవుతున్న రైతులు, రెండు గ్రామాల జి.పి సిబ్బందితో రాకపోకలను నిలిపివేశారు,పంట పొలాలకు వెళ్లే దారి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, మరియు మునగాల వెళ్లే వాహ నదారులు బ్రిడ్జి వేయకపోవడంతో ర్యాంపు వేయడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం గుర్తించి ఈ బ్రిడ్జి వేయించగలరని జగన్నాధపురంగ్రామస్తులుమరియు కలకోవ గ్రామస్తులు జగన్నాధపురం వెళ్లే దారి లేక ఇదే రహదారి కావడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.నరసింహుల గూడెం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ప్రభుత్వం స్పందించి తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



# అకాలవర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

తెలంగాణ రైతుసంఘం జిల్లాఉపాధ్యక్షులు

మెదరమెట్ల వెంకటేశ్వరరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 29**

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఇటీవల కురిసిన మెంథాతుఫాన్ వల్ల పడిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న తెలంగాణరైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు.ఈసందర్భంగా మెదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,మునగాల మండలంతో పాటు వివిధ గ్రామాలలో నేడు కురుస్తున్న మెంథాతుఫాను వల్ల పత్తి రైతులకు మరియు వరి రైతులకు తీవ్ర నష్టం జరిగిందని దీనిని ప్రభుత్వ అధికారులు పరిశీలన చేసి వారికి నష్టపరిహారాన్నిచెల్లించాలని,వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం నాయకులు నిడిగొండ శంబయ్య, నందిగామ సైదులు, రేఖ లింగయ్య, దాసరి నరేష్,ముంత రాములు,వీరబోయిన లింగయ్య, రావులపెంట వెంకన్న, ములకలపల్లి సైదులు,నాగరాజు, వట్టెపు చిన్న సైదులు, తదితరులు పాల్గొన్నారు.





# రక్త ధాతలుగా రక్షక భటులు

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన

శిబిరం ఏర్పాటు మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో

డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో రక్తదానం

**నీలగిరి వార్త/ నల్గొండ జిల్లా బ్యూరో/ అక్టోబర్ 29**

ఖాకీ గుండెల మాటున కరకు ధనమే కాదు.. సామాజిక శ్రేయస్సుకు పాటుపడే గుణం ఉందంటూ చాటారు మిర్యాలగూడ పోలీసులు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా డిఎస్పీకే రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజారక్షణలో నిరంతరం పనిచేసే పోలీసులు విధి నిర్వహణతో పాటు రక్తదానం చేసి, మరికొందరికి ప్రాణదాతలుగా మారటానికి సిద్ధమయ్యారు. వారి స్ఫూర్తి కి తాము కూడా సై అంటూ యువకులు తరలివచ్చి రక్తదానం చేశారు. సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు సిబ్బంది పలువురు ఉత్సాహంగా రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎందరో పోలీస్ అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని, ఉద్యోగ బాధ్యతలు వారు చూపిన స్ఫూర్తితో ప్రతి పోలీస్ అంకితభావంతో పని చేయాలన్నారు. విధి నిర్వహణతో పాటు సామాజిక సేవ కు కూడా ముందుకు వచ్చిన పోలీసులను, యువకులను అభినందించారు. రక్తదానం చేయటం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమని అన్నారు. రక్తదానంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి,యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, వన్ టౌన్,టూ టౌన్ సిఐలు నాగభూషణరావు, జెట్టి సోమ నరసయ్య, ఎస్సైలు ఏ సైదిరెడ్డి, బి రాంబాబు, ఎం లక్ష్మయ్య, కృష్ణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకి అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలి: ఎస్సై డి వెంకటేశ్వర్లు

**నీలగిరివార్త/ నల్గొండ జిల్లా బ్యూరో/అక్టోబర్ 29**



మెంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వేములపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు సూచించారు. ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని చెప్పారు. రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయాణి ంచ వద్దన్నారు.గ్రామాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతాల్లో ఉండవద్దని కొందరు యువకులు చెరువులు వాగుల్లో ఈతకు, చేపలు పట్టేందుకు వెళ్లవద్దని సూచించారు.ముఖ్యంగా గొర్రెల కాపర్లు చాలా జాగ్రత్తగా ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చెట్ల కింద ఉండరాదని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో సహాయం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్100 ద్వారా పోలీసులకు సంప్రదించాలని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు మండల ప్రజలకు సూచించారు.మూడురోజులపాటు వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలను చెరువుల వద్దకు పంపవద్దని, గ్రామాల్లో ఇండ్ల వద్ద కరెంటు వైర్లకు తాకవద్దని సూచించారు

# వర్షపు నీటిని తొలగించి చర్యలు చేపట్టిన మున్సిపల్ శాఖ అధికారులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో అప్రమత్తత చేపట్టి చర్యలు తీసుకుంటున్నట్లు దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన అన్నారు.
నిన్న రాత్రి నుండి తుఫాన్ కారణంగా కూసుస్తున్న వర్షం వలన పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన షాలిబండ, గణేష్ నగర్, పాత రామాలయం, ముత్యాలమ్మ బజారు నందు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టినట్లు మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ తెలిపారు. అయ్యప్ప నగర్, ముదిగొండ ఎక్స్ రోడ్ వద్ద నీరు నిలవడం వలన జె సి బి ద్వారా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టినట్లు మరియు అదేవిధంగా పాత రామాలయం దగ్గర కులడానికి ఉన్న పాత ఇండ్లను జె సి బి సహాయంతో ఇండ్లను నెలమట్టం చేయడం చేయించడం జరిగింది. 24 గంటలు అందుబాటులో ఉండాలని అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో ఇంకా ఎక్కడైనా వర్షాల కారణంగా ఇబ్బందులు ఉన్నట్లైయితే 9885361336, 9618224224, 9705303143 నెంబర్లకు తెలియజేయాలని పట్టణ ప్రజలకు సూచించారు.



# హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయగానసభలో

"చిక్క మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

"సాహితీ రత్న అవార్డు 2025 అందుకున్న బచ్చలకూర సురేష్"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 29**

మునగాల:హైదరాబాద్ లోని చిక్కడపల్లి ....త్యాగరాయ గాన సభలో... జరిగినటువంటి చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కోదాడ పట్టణా పరిధిలో శ్రీరంగపురం గ్రామానికి చెందిన బచ్చలకూర సురేష్ (మునగాల మండలం ఆకుపాముల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల లెక్చరర్ ) కి ...సాహితీ రత్న అవార్డు -2025, అందుకోవడం జరిగింది .గతంలో బచ్చల కూర సురేష్ ఎన్నో రచనలు చేసి ఎన్నో పుస్తకాలు, ఎన్నో కవితలు,ఎన్నో పాటలు రాసి ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు లు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దైవజ్ఞ శర్మ, (దేవి సరస్వతి ఉపాసకులు,) శ్రీ శ్రీనివాస రెడ్డి, (హైకోర్టు లాయర్,) తదితర ప్రముఖులు పాల్గొనడం జరిగింది



# పునరావాస కేంద్రాలను పరిశీలించిన

నగర మేయర్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బల్దియా పరిధి 40 వ డివిజన్ ఉర్సు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి అందిస్తున్న సౌకర్యాలను ఆశ్రయం పొందుతున్న బాధితులను అడిగి తెలుసుకున్న మేయర్ భారీ వర్షాల నేపథ్యం లో అప్రమత్తం గా ఉండాలని బరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో32 డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి తదితరులు పాల్గొన్నారు.



# 21వ డివిజన్ అభివృద్ధకి కృషి చేస్తా

మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగినటు వంటి తూర్పు నియోజకవర్గం అభివృద్ధి సమీక్షా సమావేశం కొండా సురేఖ,దేవాదాయ ధర్మాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ సమస్యలు మరియు డివిజన్ అభివృద్ధిపై మాట్లాడుతున్న కార్పోరేటర్ ఎండి పూరా?న్ ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ , జిడబ్ల్యుఎంసీ అన్ని విభాగాల అధికారులు. కుడా అధికారులు పాల్గొనడం జరిగింది.



# తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



మోంధా తుఫాన్ నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ తరపున ప్రజలను అప్రమత్తం చేశారు. సూర్యాపేట జిల్లాకు ప్రజలకు రెయిన్ అలర్ట్ వుందని, మోందా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్ష సూచన. వుందని జిల్లా ఎస్పి నరసింహా ఐపిఎస్ తెలిపారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని పలు సూచనలు చేశారు. వరి, పత్తి పంటల రైతులు పంట తడవకుండా జాగ్రత్త పడాలని, అత్యవసర సమయంలో డయల్ 100, సూర్యాపేట పోలీస్ కంట్రోల్ రూమ్ కు 8712686026 ఫోన్ చేయాలని తెలిపారు.. ఎక్కడైనా రోడ్లపై నుండి నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటే అలాంటి కల్వర్టులు, వంతెనలు దాటవద్దను, ప్రమాదాల బారిన పడవద్దు అని కోరారు. జిల్లా పోలీస్ శాఖ అంత అప్రమత్తంగా ఉన్నారని, ప్రమాదాలు స్థలాలు నాళాలు, వంతెనలు, కల్వర్టు ల వద్ద పికెట్ ఏర్పాటు చేశామని చెప్పారు. వరద నీరు వంతనెలపై నుండి ప్రవహిస్తే వాహనాలతో వంతెనలు దాటవద్దని కోరారు. ప్రజలు పోలీసు వారి సూచనలు పాటించాలని తెలిపారు. విద్యుత్ స్థంబాలు, తీగలు ముట్టుకోవద్దు, మరమత్తులు చేయొద్దని, రైతులు వ్యవసాయ బొరుల వద్దకు వెళ్ళవద్దని సూచనలు చేశారు. చేపలవేటకు వెళ్ళవద్దు, పశువు, మేకలు, గొర్ల మందలు మేతకు పొలాలకు వెళ్ళవద్దు. పాత ఇండ్లలో ఉండవద్దు, ప్రయాణాలు రద్దు చేసుకోవాలి. పంటలు కోసిన రైతులు పంట తడవకుండా జాగ్రత్తగా ఉండాలి. కూలి పనులకు వెళ్ళేవారు వర్ష సూచన తగ్గేవరకు పనులు అపుకోవాలి, గృహ నిర్మాణం పనులు చేసే కూలీలు బయట పైఎత్తు పనులు చేయవద్దని ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణాల్లో కొన్ని ప్రాంతాల్లో కాలనీలకు నీరు చేరి అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పిల్లలకు ఆటలకు బయటకు పంపవద్దని కోరారు.

# విజయరాఘవపురం పబ్లిక్ పార్క్ పక్కన రోడ్డుకు ప్రమాదకరంగా ఉన్న బావి, నీ పరిశీలిస్తున్న"

మండలఅభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్

గ్రామపంచాయతీ సిబ్బందితోతాత్కాలిక ప్రహరి ఏర్పాటు చేయించిన

ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 29**

మునగాల:మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో పబ్లిక్ పార్క్, పక్కన ఉన్న బావి, రోడ్డు ప్రమాదకరంగా ఉన్నది,ఈ విషయాన్ని గమనించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్, గ్రామపంచాయతీ సిబ్బందితో తాత్కాలిక ప్రహరీ ఏర్పాటు చేయడమైనది, ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ, ప్రయాణికులు మూల మలు పులను గమనిస్తూ ప్రయాణం చేయాలని, ఈసమస్యనుఅతిత్వరలోనే పరిష్కరించ బడు తుందని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చేపిస్తానని ఈసందర్భంగావారుతెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉపేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# శిశువులను అమ్మడం- కొనడం నేరం

చట్టపరంగా కఠినమైన చర్యలు: సిడిపిఓ రేఖల మమత

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 29**

మిర్యాలగూడ(యూ) ప్రాజెక్ట్ పరిధిలోని ,గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని మొదట పాప పుట్టి, రెండవసారి గర్భిణీ గా ఉన్న లబ్ధిదారురాలు ఇంటికి సీడీపీఓ మమత వెళ్లి గృహ సందర్శన చేయడం జరిగింది. ఈ గృహ సందర్శనలో భాగంగా సీడీపీఓ మేడమ్ మాట్లాడుతూ.. ఆ గర్భిణీ స్త్రీ కి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, బ్లడ్ శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు.అదేవిధంగా బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టించాలని వివరించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో అనేక రకాల శిశు విక్రయాలు జరుగుతున్నాయని, అది తీవ్రమైన నేరమని, ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించినా, విక్రయించినట్లు తెలిసినా చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయని.. ఈ సందర్భంగా వివరించడం జరిగింది. అదేవిధంగా పుట్టేవారు పాపైనా, బాబు అయినా సమానంగా చూడాలని.. లింగ వివక్షత చూపకూడదని వివరించడం జరిగింది. అదేవిధంగా ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో.సెక్టార్ సూపర్వైజర్ : నజీమా బేగం మొహ్మద్ .బ్లాక్ కో ఆర్డినేటర్:కవిత.అంగన్వాడీ టీచర్: అరుణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులు

**జస్టిస్ గవాయ్ పై దాడి దుర్మార్గపుచర్య**

**దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం**

**నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ**

**విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

అక్టోబర్ 29:

భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. అలాంటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీం కోర్టులో బూటుతో దాడి ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ఆ సంఘటన దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెర పోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావటం లేదన్నారు. కేసులు పెట్టలేదు. న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదు. మానవ హక్కుల కమిషన్ స్పందించలేదు. అంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించినట్లే చట్టాలకు విలువ ఇవ్వని వారిగా పరిగణించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ ప్రశ్నించారు. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతా రన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరన్నారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించాడని ఐదుగురు జడ్జిల బృందం అర్థగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రివాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రివాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తుచేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి



జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని, దళితులు ఏ స్థాయికి ఎదిగినా కూడా అవమానాలు దాడులు, హత్యలు, జరుగుతున్నాయన్నారు. వారికి న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ.. మా విశ్వాసాల పరంగా దాడి చేశాం.. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు దేశంలో గౌరవించు కుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయ వ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయలతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు చిలక నాగరాజు, గొల్లమందల ముత్తా రావు, తోళ్ళ సురేష్, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కనకం జనార్ధన్, చింతిరాల నాగభూషణం, కొలికపోగు ప్రభు, సూరేపల్లి నాగేశ్వరరావు, తోళ్ళ వెంకన్న, పొట్ట పింజర బాలస్వామి, పార్షపు ఇనుక, పగిడిపల్లి రవీందర్, మాదాసు వెంకన్న, లంజపల్లి భద్రం, పడిశాల నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, చిర్రా ఉపేందర్, స్వామి, చాగంటి నరసింహారావు, రాజు, నాగేశ్వ్రరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు అలుగు పోస్తున్న జలాశయం..

నీలగిరి వార్త పాలేరు....

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు నదీ పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయంలో వరద ప్రవాహం కొనసాగుతుంది. ఇప్పటికే సాగర్ జలాలతో నిండు కుండలా ఉన్న జలాశయం రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు అలుగు పారుతుంది. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 23 అడుగులు కాగా ప్రస్తుతం 22.05 అడుగులకు చేరుకుంది. జలాశయానికి 2,615 క్యూసెక్కుల నీరు వస్తుంది. దీంతో దిగువకు 2,864 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టారు...



# తుఫాన్ అప్రమత్తతకు గ్రామస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు. తాసిల్దార్ సునీత ఎల్జిబెత్

ముదిగొండ,అక్టోబర్ 29, నీలగిరి వార్త.

మొంథా తుఫాను కారణంగా మండలవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి అప్రమత్తంగా ఉండాలని ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. గ్రామాల్లో ఎవరూ వర్షాల సమయంలో బయటకు వెళ్లరాదని, వ్యవసాయ పనులు, చేపలు పట్టడం లేదా పశువులను తీసుకెళ్లడం వంటి పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.పాత ఇళ్లు లేదా కూలిపోవచ్చని భావిస్తున్న ఇండ్లను వెంటనే ఖాళీ చేసి, గ్రామ పంచాయతీ కార్యాలయాలు లేదా పాఠశాల భవనాల్లో ఏర్పాటు చేసిన షెల్టర్‌లలో తాత్కాలిక నివాసం ఏర్పరచుకోవాలని సూచించారు.అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు తమ తమ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, సంబంధిత శాఖల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ పండ్రేగుపల్లి మున్నేరు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి, జానిమియా, గ్రామ పంచాయతీ కార్యదర్శి తులసిరామ్ ఉన్నారు.




# సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, యువత, విద్యార్థులు చిన్నారులు, వృద్దులు పోలీసులు ఉత్సహంగా పాల్గోన్నారు. ఈ ర్యాలీ లో వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ తో పాటు చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్న ఈ ర్యాలీ కి అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ పచ్చా జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్, హన్మకొండ కలెక్టర్ కార్యాలయం నుండి తిరిగి ఇదే మార్గం నుండి నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరు కున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గోన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావవ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుం బాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్



కమిషనర్, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి మాట్లాడుతూ నిత్యం సైకిలింగ్ చేయడం మన ఆరోగ్యాన్ని పరి రక్షించు కోవచ్చుని, సైకిలింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చు కోవాలని తెలిపారు.ఈ ర్యాలీలో అదనపు డిసిపి లు, శ్రీనివాస్, ప్రభాకర్, బాలస్వామి, ఏ ఎస్పీ శుభం, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరుసత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, లింగాల ఘనపూర్ మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి తదితరులు ఉన్నారు..



# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలి





**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.**

**బల్దియా, ఇరిగేషన్, రెవెన్యూ, కుడా అధికారులతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల పై సమీక్ష.**

**సమీక్ష సమావేశం లో పాల్గొన్న మేయర్ కమిషనర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమ కొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ , బల్దియా, ఇరిగేషన్, రెవెన్యూ, కూడా అధికారులతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో చేపట్టిన పూర్తయిన కొనసాగుతున్న అభివృద్ధి పనులను కూలంకుషంగా చర్చించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా అధికారులు అభివృద్ధి పనుల తీరు ను తెలియజేస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 24 డివిజన్ల లో ఇప్పటివరకు 673 పనులను రూ .108 కోట్లతో చేపట్టగా అందులో రూ. 25 కోట్లతో 360 పనులు పూర్తి కావడం జరిగిందని రూ. 19 కోట్ల తో చేపట్టిన 69 అభివృద్ధి పనులు వివిధ పురోగతి దశలో కొనసాగుతున్నాయని ఇంకా 53 పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రూ.20 కోట్లతో చేపట్టిన 63 పనులు టెండర్ దశలో ఉన్నాయని రూ. 12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే 50 పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఇంకను టెండర్ పూర్తి కానీ పనులను త్వరితం గా టెండర్ ప్రక్రియను పూర్తి చేసి ఆయా పనులను కూడా ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కొన్ని డివిజన్లలో టెండర్ పూర్తి అయినను కాంట్రాక్టర్లు పనులను చేపట్టడం లేదని పలువురు కార్పొరేటర్లు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయా కాంట్రాక్టర్ల టెండర్లు రద్దుచేసి టెండర్ ను రీ కాల్ చేసి ఇతరుల కాంట్రాక్టర్ లకు కేటాయించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దేశాయిపేట లక్ష్మీ టౌన్ షిప్ వెళ్ళే బ్రిడ్జి నిర్మాణం చేపట్టుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు , శంభునిపేట ప్రాంతంలో స్లాటర్ హౌస్ ల ఏర్పాటుకు వెంటనే స్థలం కేటాయించాలని ఆర్డిఓ ను ఆదేశిస్తూ అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని బల్దియా అధికారులను మంత్రి ఆదేశించారు.వరంగల్ సర్కిల్ లో ఈఈ, డిఈ స్థాయి అధికారులు పూర్తి స్థాయి లో లేనందున పనులు సక్రమంగా జరగడంలేదని పలువురు కార్పోరేటర్లు మంత్రి దృష్టికి తీసుకురాగా హనుమకొండ వరంగల్ డివిజన్ లకు సమాంతరంగా ఇంజనీరింగ్ అధికారులు, ఇతర సిబ్బంది ఉండాలని, వరంగల్ సర్కిల్ కు వెంటనే రెగులర్ ఈఈ ను నియమించాలని కమిషనర్ ను ఆదేశించారు. ప్రతి డివిజన్ లో సమగ్ర పారిశుద్ధ్య నిర్వహణ గాను ట్రాక్టర్లు స్వచ్ఛ ఆటోలు పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సానిటేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. తమ డివిజన్ లలో స్మశాన వాటిక లకు ప్రహరీ గోడలు, డ్రైన్ లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా డివిజన్ లలో పోల్ షిఫ్టింగ్ చేయాలని కార్పొరేటర్లు కోరగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా అన్ని డివిజన్లకు జెసిబిలు పంపేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రూ.4 కోట్లతో పోల్స్ షిఫ్టింగ్ లకు టెండర్ పిలవడం జరిగిందని తెలిపారు శానిటేషన్ నిర్వహణ సక్రమంగా జరగడంలేదని కార్పొరేటర్లు శానిటేషన్ సిబ్బంది సక్రమంగా రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా ఐసిసిసి ద్వారా చెత్త సేకరణ,తరలింపు వాహనాలను స్ట్రీమ్ లైన్ చేయడం జరిగిందని నెల రోజుల్లో పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వచ్చే అవకాశం ఉందని అనంతరం ఈ సమస్య ఉత్పన్నం కాదని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ లకు చెందిన కార్పొరేటర్ల తో పాటు బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్ కూడా సి పి ఓ అజిత్ రెడ్డి ఎస్ ఈ సత్యనారాయణ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ , జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, ఆర్డీఓ సుమా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు.. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు.తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ వడ్డేపల్లి మురళి

**ముదిగొండ,అక్టోబర్ 29,నీలగిరి వార్త.**




మొంథా తుఫాన్ కారణంగా మండలంలో వర్షాలు, ఈదురుగాలులు ముమ్మరంగా కురుస్తున్న నేపథ్యంలో ముదిగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వడ్డేపల్లి మురళి ప్రజలకు జాగ్రత్త సూచనలు జారీ చేశారు.వర్షాల సమయంలో పాత ఇళ్లలో లేదా శిథిల గోడల వద్ద ఉండకూడదని, విద్యుత్ సంబంధిత పనులు చేయరాదని ఆయన హెచ్చరించారు. కరెంట్ తీగలు, స్తంభాలు తాకకూడదని, చెట్ల కింద వర్షం నుంచి ఆశ్రయం పొందకూడదని సూచించారు.చిన్న పిల్లలను బయటకు ఆడుకోవడానికి వెళ్లనీయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాత లేదా బలహీనమైన ఇళ్లలో నివసించే వారు వెంటనే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సీఐ మురళి సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం కోసం 100 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.ప్రభుత్వం విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వర్షాలు తగ్గే వరకు ఇంట్లోనే ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మొంథా తుపాన్ తో జాగ్రత్త

### పాలేరు ప్రజలకు ' కందాళ ' సూచన

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం....**



ఖమ్మం జిల్లా పాలేరు మోంథా తుఫాన్ రెండు తెలుగు రాష్ట్రంలను ముంచెత్తుతున్నందున ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల పాలేరు నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి కోరారు. పురాతన ఇళ్లలో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళాలని సూచించారు. నదులు,వాగులు లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు వంటి ప్రాంతాలకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకుండా జాగ్రత్త పడాలని కోరారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**రైతన్నలారా... జర భద్రం**

రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను, వైర్లను తడిచిన చేతులతో తాకొద్దని... నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదని కోరారు.

# అండర్ బ్రిడ్జి కింద ఉన్న మురుగు కాలువకు శాశ్వత పరిష్కారం చేపట్టాలనీ

**మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం.**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అండర్ బ్రిడ్జి వరంగల్ ఖమ్మం ప్రధాన ప్రధాన రహదారిలో ఉన్న అండర్ బ్రిడ్జి ప్రాంతంలో నిత్యము మురికి నీళ్లు నిలువుండడంతో నిత్యము ఆ రోడ్డులో ప్రయాణిస్తున్న వాహనం దారులకు పాదాచారులకు దుర్గంధంతో ఇబ్బంది పడుతుందని వల్ల వెంటనే శాశ్వత పరిష్కారం చేపట్టాలనీ మాజీ కార్పొరేటర్ శామంతుల శ్రీనివాస్ తోపాటు ఆ ప్రాంతం ప్రజలతో కలిసి మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందించారు. ఆమె సానుకూలంగా స్పందించి బల్ది అధికారులకు వెంటనే పరిష్కార మార్గాలు చేయాలని ఆదేశించారు.



# ఖిలావరంగల్‌లో తహసీల్దార్ ఇక్బాల్ పర్యటన వర్షంలో ప్రజల బాగోగులపై ఆరా

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ఖిలావరంగల్ మండల తహసీల్దార్ ఇక్బాల్ కుండపోత వర్షంలో బుధవారం లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. వరద ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో సమస్యలను స్వయంగా పరిశీలించి, ప్రజలతో మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులు ఉన్నప్పుడే బయటకు రావాలని సూచించిన ఇక్బాల్, ప్రభుత్వం మరియు అధికారులు ప్రజలకు అండగా ఉన్నారని తెలిపారు. వాగులు, చెరువులు, లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తూ సిబ్బందికి తగిన సూచనలు అందిం చారు.ఈ పర్యటనలో ఆర్ఐ కీర్తన్, జూనియర్ అసిస్టెంట్లు వంశీ, శివ, జిపిఓ సుభాష్ పాల్గొని ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు.

# భారీ వర్షాల నేపథ్యంలో నేడు ఇంటర్ కళాశాలలకు సెలవు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేట్ కళాశాలలకు 30వ తేదీ గురువారం రోజు నేడు సెలవు ప్రకటిస్తున్నట్లు వరంగల్ జిల్లా ఇంటర్ విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలియచేశారు. విద్యార్థులు కళాశాలలకు రాక-పోకలకు వచ్చే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు వెంటనే తగు సమాచారం చేరవేస్తూ సెలవు ప్రకటించాలని ఆయన ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని డిఐఈఓ సూచించారు.

# మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించాలిపునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి
### అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకుకలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్
### మున్నేరు ప్రాంతాలలో వరద ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 29:**

ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే



అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తో పాటు

### ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 60 సెంటర్లలో సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు అన్నిచోట్ల ఒకేసారి పాద యాత్ర మరియు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శాస్త్రి నగర్ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామ్ చందర్ రావు తో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి కి అమూల్యమైన ఓటు వేసి మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల దృష్ట్యా ప్రజలు భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. ఈ రోజు ప్రచారానికి ప్రజల స్పందన చూస్తుంటే, జూబ్లీహిల్స్ తో పాటు భవిష్యత్తులో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కూడా బీజేపీ సర్కార్ రానున్నది అని స్పష్టంగా తెలుస్తుంది. ముగ్గురు అభ్యర్థులలో ఒకరు బి.ఆర్.ఎస్ అభ్యర్థి సానుభూతి తో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మునుపటి ఎం ఐ ఎం అభ్యర్థి ఎం.ఐ.ఎం పార్టీ మద్దతు తో చీకటి ఒప్పందం చేసుకొని గెలవాలని చూస్తున్న విషయం ప్రజలందరికి తెలిసినదే. అసలు పోటీ చేసేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థా లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థా అని ప్రజలే అడుగుతున్నారు. ఇద్దరి అభ్యర్థిలతో పోల్చుకుంటే బీజేపీ పార్టీ అభ్యర్థి లంకెలా దీపక్ రెడ్డి వివాదరహితుడు మెరుగైన అభ్యర్థి అని ప్రజలు గ్రహించారు.ఈ కార్యక్రమం లో నిజామాబాద్ శాసనసభ్యులు శ్రీ దాన్ పాల్ సూర్యనారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు , మాజీ పార్లమెంట్ సభ్యులు గరికపాటి మోహన్ రావు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసిన ఎంపీ

### వరంగల్,హనుమకొండ జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎంపీ డా.కడియం కావ్య.
### అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.
### లోతట్టు ప్రాంత వాసులను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.
### వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



మొంథా తుపాను ప్రభావంతో వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజల భద్రతపై అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సూచించారు. జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్, రోడ్డు భద్రత తదితర శాఖల అధికారులతో ఎంపీ డాక్టర్ కావ్య టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే ప్రమాదం ఉన్న గ్రామాలు, కాలనీల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, చెరువులు, వంతెనల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి అని ఎంపీ సూచించారు. రైతుల పంటలకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో ఎవరూ చేపలు పట్టడానికి, నీటి ప్రవాహాల వైపు వెళ్లరాదని ఎంపీ ప్రజలను హెచ్చరించారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని, అత్యవసర సహాయార్థం అధికారులు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్లకు సంప్రదించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సహాయక బృందాలను సిద్ధం చేయాలని, అవసరమైన ఆహారపదార్థాలు వైద్య సాయం, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్లకు ఎంపీ డా.కడియం కావ్య సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్ష.
### రేపు జిల్లాలోని విద్యా సంస్థలకు సెలవు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పరిస్థితిపై జిల్లా అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో వరద పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని వర్ష ప్రభావం స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వర్ష ప్రభావం, పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎడతెరిపి లేకుండా మరిన్ని రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలు, కళాశాలలకు గురువారం సెలవును ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.

# బీజేపీలో చేరిన పోగుల అశోక్

### గత ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన పోగుల.
### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన గంట రవికుమార్.
### రాష్ట్రం లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం
### బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గత లోక్ సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా వరంగల్ ఎంపీ స్థానానికి పోటీ చేసిన పోగుల అశోక్ బుధవారం శివనగర్ లోని పార్టీ కార్యక్రమంలో బీజేపీలో చేరారు. ఆయనకు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు మరో ఇద్దరు వ్యాపారులు ఐత వినోద్ కుమార్, చింతం పురుషోత్తం కూడా బీజేపీలో చేరారు. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలేపాక మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. దేశంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని గంట పేర్కొన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా స్థానిక ఎన్నికల్లో బీజేపీ అధిక సీట్లను గెలుచుకోవడం ఖాయమని గంట స్పష్టం చేశారు.పార్టీలో చేరిన పోగుల అశోక్ మాట్లాడుతూ బీజేపీ చొరవతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని, మిగతా పార్టీలు ఓట్ల కోసం హామీలు ఇచ్చి ఎస్సీలను మోసం చేశాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. వాటి వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీతోనే దేశం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. జిల్లాలో పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యలపై జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ చేస్తున్న పోరాటానికి ఆకర్షితుడినైనట్టు స్పష్టం చేశారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఏనమాముల మండల అధ్యక్షులు బుద్దే శ్రీనివాస్, జిల్లా నాయకులు వడ్డమానుకోట తిరుపతి, బొడ్డు రాకేష్, తమ్మిశెట్టి క్రాంతి కుమార్, కొత్తకొండ రాజు, శ్రవణ్ నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల అంకితభావమే శాఖ ప్రతిష్ఠకు బలమైన పునాది..

**రాష్ట్ర ఆడిట్ సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు**

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్తబీ

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఆడిట్ ఉద్యోగుల ఆదరాభిమానాలకు మంత్రముగ్ధులైన సంచాలకులు.రాష్ట్ర ఆడిట్ శాఖ రాష్ట్ర సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన సందర్భంగా, కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులకు శాలువా, పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు. అలాగే వేములవాడ దేవస్థానం ఆడిట్ అధికారి వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ప్రసాద కండువా సమర్పించారు. ఆడిట్ ఉద్యోగులు తమ ఆదరాభిమానాలను వ్యక్తపరుస్తూ శాలువాలు, బొకేలు, పుష్పగుచ్ఛాలు అందించి ఘన సన్మానం చేశారు.తదనంతరం, సంచాలకులు వెంకటేశ్వరరావు ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఉద్యోగి అంకితభావం, క్రమశిక్షణ, కమిట్‌మెంట్‌తో విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి గుర్తింపు తెచ్చేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ సంబంధిత ఇబ్బందులు ఎదురైనపుడు తాను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ "ఎంతోమంది అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ఉద్యోగులను ప్రోత్సహిస్తూ, ఆన్‌లైన్ ఆడిట్ ద్వారా మన తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా నిలిపిన విజన్ ఉన్న నాయకుడు మా డైరెక్టర్ ఎల్లప్పుడూ ఉద్యోగులను అభిమానించి, ప్రేమించి, ప్రోత్సహిస్తూ, చిరు ఉద్యోగులను చిన్నచూపు చూడకుండా ఆపదలో అండగా నిలబడి ఉద్యోగుల



కుటుంబాల్లో మనోధైర్యాన్ని నింపే మహోన్నత వ్యక్తి ఆయన.ఎన్నో బాధ్యతల మధ్య కూడా ఉద్యోగుల కుటుంబాల్లో జరిగే వివాహాల వంటి వ్యక్తిగత సందర్భాలకు హాజరై ఆశీర్వదించడం మా ఉద్యోగులందరికీ గర్వకారణం," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ (వరంగల్) జనరల్ పోరిక రాము, జిల్లా స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ రంజిత చికిలే, డిప్యూటీ డైరెక్టర్ వేణు మాధవరెడ్డి సుచేత, జోయల్ త్రినాద్ దత్తు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎంప్లాయ్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ,ఆడిట్ ఉద్యోగులు ముప్పిడి కిరణ్‌కుమార్, రాజేష్ భరద్వాజ్, ఏ.వి. రాజేశ్వరరావు, రామస్వామి, అల్లే శ్రీనివాస్, పవన్, వంశీ లక్ష్మీకాంతయ్య కృష్ణమోహన్ శంకర్ తదితరులు ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై రేప్ కేసులో నిందితునికి పోక్సో కేసు యావజ్జీవ కారాగార శిక్ష జరిమానా

**నేరస్థుడు అంతటి వారైనా, ఎంత దూరం వెళ్లినా చట్టం ముందు తప్పించుకోలేరు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కేసులో శిక్ష పడుతుంది అని తెలిసి విదేశాలకు పారిపోయిన చట్టపరమైన చర్యలు తీసుకొని నిందితుడిని కోర్టు ముందు హాజరు పరిచిన మరియు కేసు విచారణ చేసిన అధికారులను అభినంది ంచిన జిల్లా ఎస్పీ . మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక వ్యక్తి 8వ తరగతి చదువుతున్న తన కూతురు ఇంటి ప్రక్కన ఉండు వరుసకు నానమ్మ అగువారి ఇంటిలో నానమ్మ వద్ద కేజీబీవీ స్కూలు నుండి సెలవులకు వచ్చినప్పుడు రాత్రిపూట వెళ్లి పడుకునేది. దసరా సెలవులకు వచ్చిన సందర్భంలో రాత్రి వెళ్లి పడుకున్న సమయంలో ఇంటి ప్రక్కన ఉంటున్న భూక్యా గణేశ్ తండ్రి: కనిరామ్ (వయసు 26 సంవత్సరాలు) మాచరెడ్డి మండలం అను వ్యక్తి తన కూతురిని నిద్రలో నుండి లేపి అరిస్తే చంపేస్తా అని భయపెట్టి బలవంతంగా శారీరక బలత్కారం చేశాడని తర్వాత ఆ విషయం ఎవరికి చెప్పద్దు అని భయాెట్టగా తర్వాత స్కూల్లో కొద్దిరోజుల తర్వాత అనారోగ్యంనికి గురి కావడంతో తన కూతురు భూక్యా గణేశ్ శారీరక బలత్కారం చేసిన విషయం తెలిపిందని కావున తేదీ 13.01.2018 నాడు అతనిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని మాచారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.ఇట్టి కేసులో బాధితురాలితో సహా వారి ఇంటివారిని, చుట్టుపక్కల వారిని విచారించి నేరస్తుడగు భూక్యా గణేశ్ తండ్రి: కనిరామ్, (వయసు 26 సంవత్సరాలు) ను అరెస్టు చేసినారు. అన్ని రకాల సాక్షాదారాలు అన్నింటిని సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని గౌరవ జిల్లా న్యాయమూర్తి వి ఆర్ ఆర్ వర ప్రసాద్ ని%శీ%దితునికి జీవిత ఖైదు శిక్ష, ?30,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి కామారెడ్డి డిఎస్పి టి. లక్ష్మీనారాయణ, మాచారెడ్డి ఏస్ హెచ్ ఓ యం. కృష్ణ మూర్తి. పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు, కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఏఎస్పి బి. చైతన్య రెడ్డి ని, రూరల్ సర్కిల్



ఇన్స్పెక్టర్ రామన్, ఎస్ హెచ్ ఓ అనిల్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్లు వి. జానకి రామ్, హరిప్రసాద్, ప్రకాష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# వేములవాడ పట్టణ వాహనదారులకు బిగ్ అలెర్ట్..ఇకపై సీసీ కెమెరాల ఆటోమేటిక్ క్లిక్..

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలి.ఆటోమేటిక్ కెమెరాల ను అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ రాజన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణ పరిధిలోని కోరుట్ల బస్టాండ్ సాయిరక్ష చౌరస్తా ఒల్డ్ బిడ్జి తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి సిరిసిల్ల నుండి వచ్చే దారిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల ర్యాష్ డ్రైవింగ్ త్రిబుల్ డ్రైవింగ్ మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ-చాలాన్ జారీ చేయబడుతాయన్నారు ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం చోరీ వాహనాలను గుర్తించడం అనుమానిత వాహనాలు గుర్తించడం నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు.పట్టణ ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్ మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన ఐఎంఏ వారిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ రూరల్ సి.ఐ శ్రీనివాస్ ఎస్ఐ లు రామ్మోహన్ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం ఎల్లగౌడ్ సముద్రాల రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పోలీస్ అమరవీరుల వార్షికోత్సవం సందర్భంగా :

**మెగా రక్తదాన శిబిరం. పర్యవేక్షించిన సీఐ దొరవారి రాజారెడ్డి. ఎస్సై బొజ్జ మహేష్ . భారీ స్థాయిలో స్పందన నియోజకవర్గం నలువైపుల నుంచి ఉత్సాహంగా పాల్గొన్న యువత**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా, జిల్లా ఎస్పీ శ్రీ రాజేష్ చంద్ర, ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీసుల పిలుపు మేరకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది, యువత, పోలీసు కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఇట్టి కార్యక్రమం ద్వారా మొత్తం 55 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ రాజా రెడ్డి మాట్లాడుతూ ఎరోడ్డు ప్రమాదాలు, అత్యవసర చికిత్స అవసరమయ్యే సందర్భాల్లో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న వారు అనేకమంది ఉన్నారని, రక్తదానం ద్వారా మనం ఎవరికో ప్రాణదాతలమవుతామని అన్నారు.యువత రక్తదానం చేయడమే కాకుండా సామాజిక సేవలో ముందు ండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బొందుగుల నగేష్ పాల్గొని రక్త దానం చేయడం జరిగింది పోలీసులు ప్రజల భద్రత కోసం రాత్రింబగళ్లు సేవలందిస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులకు తోడుగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు.ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు చేకూరుస్తారని పేర్కొన్నారు.



ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అమరవీరుల సేవలను స్మరించుకోవడం ద్వారా పోలీసు వృత్తి గొప్పతనాన్ని గుర్తు చేసుకోవాలని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు రెడ్‌క్రాస్ సొసైటీ, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు అందరికీ అధికారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి పోలీస్ స్టేషన్ల ఎస్సైలు బొజ్జ మహేష్, భార్గవ్, దీపక్,ఆంజనేయులు, తదితర సిబ్బంది, రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ జనరల్ సెక్రటరీ జోషి శ్రీధర్, మండల చైర్మన్ జనార్ధన్ రెడ్డి, తల సేమియా సిబ్బంది, రెడ్‌క్రాస్ రామకృష్ణ, ఐవిఎఫ్ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు కొండ శైలేందర్ స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అనేకమంది యువత పాల్గొన్నారు.

## బిజెపి నేత రంగు భాస్కరాచారి కుమారుడి వివాహ వేడుక లో..కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ ప్రతినిధినీలగిరి వార్తబీ

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి చిన్న కుమారుడు విశ్వ సాయి వివాహ వేడుకకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. కరీంనగర్లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులు విశ్వసాయి , శివాని లను ఆశీర్వదించారు.



## సర్దార్ వల్లభాయ్ 150వ జయంతి సందర్భంగా ఐక్యతా యాత్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈ నెల అక్టోబర్ 31 తేదీన భారత మాజీ హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఐక్యత యాత్ర (యూనిటీ ర్యాలీ) నిర్వహించనున్నట్టు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ప్రకటనలో తెలియజేశారు.స్వతంత్రం అనంతరం తెలంగాణ తో పాటు అనేక సంస్థానాలను భారత దేశంలో విలీనం కావడానికి ఆద్యుడు అయిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా అక్టోబర్ 31 వ తేదీన ఉదయం 7 గంటలకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నుండి జన్మభూమి రోడ్డులోని వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఐక్యతా యాత్ర నిర్వహించనున్నట్టు తెలియజేశారు. కావున యువకులు జాతీయవాదులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు విపుల్ జైన్, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, బిజెవైఎం అధ్యక్షుడు నంది వేణు లు పాల్గొన్నారు.



## ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమం విజయవంతం చేద్దాం

**బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందిన భారత ఐక్యత ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1875లో జన్మించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత, సమగ్రతకు కృషి చేసి, కేంద్ర హోం శాఖ మంత్రిగా అసాధారణ సేవలు అందించారని తెలిపారు. రాష్ట్ర జిల్లా బీజేపీ నాయకుల ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అక్టోబర్ 31(శుక్రవారం) న భారీ స్థాయిలో జయంతి వేడుకలు జరగనున్నాయని పేర్కొన్నారు. వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై సర్దార్ పటేల్‌కు నివాళులు అర్పించాలని రాపెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు అన్నం నరసయ్య, మెరుగు లక్ష్మణ్ జవ్వాజి రాజశేఖర్ సంపత్ బాలరాజు శేఖర్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య నూతన విభాగం ఎన్నిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య కొత్త బాధ్యతలను ప్రకటించింది. తెలంగాణ జాగృతి గౌరవధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడిగా మండ అనిల్ కుమార్ ఉపాధ్యక్షుడిగా గరెపల్లి సాయి కుమార్ మరియు భూర శ్రీకాంత్ ని నియమిస్తున్నట్లు ప్రకటిం చారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ విద్యార్థులు సమాజ మార్పులో కీలక పాత్ర పోషించాలని తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య యువతలో సేవా భావం సామాజిక చైతన్యం, తెలంగాణ గౌరవం పెంపొందించాలనే ధ్యేయంతో ముందుకు సాగాలని అన్నారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన



మండ అనిల్ కుమార్ మరియు గరెపల్లి సాయి కుమార్ మరియు భూర శ్రీకాంత్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం యువత సాధికారత కోసం అంకిత భావంతో పనిచేస్తామని తెలిపారు.

## పోలీస్ అమర వీరుల స్మారక ఉత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న:

లింగంపేట్ బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్

ఎల్లారెడ్డి నాయకులు జంగం శివ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఈరోజు ఎల్లారెడ్డి పట్టణ%శీ% లోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో రెడక్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్త దాన కార్యక్రమం నిర్వహించారు.మేము సైతం అంటూ... రక్త దాన శిబిరంలో పాల్గొని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో, ఎల్లారెడ్డి, లింగంపేట, బనాపూర్ వివిధ గ్రామాల్లో నుండి దాదాపూ 12 మంది యువ బీజేపీ నాయకులు లింగంపేట బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్, హేమంత్, అనిల్, ఖాజా, రాకేష్ , సన్నీ, నరేష్, బనాపూర్ నుండి రవి,రాకేష్, భానుప్రసాద్,గణేష్, ఎల్లారెడ్డి పట్టణ నుండి జంగం శివ స్వచందంగా రక్త దానం చేశారు.




# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడి కుమారుడి వివాహంలో

ప్రముఖుల ఆశీస్సులు, నాయకుల సందడి

కామారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు ఉమ్మనగారి రాజమోహన్ రెడ్డి కుమారుడి వివాహం ఇటీవల వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, యువ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకకు ముఖ్యంగా బీజేపీ నాయకులు, పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు పేరుపల్లి సాయిబాబా,నరసింహారెడ్డి, దుర్గేష్ వీరితో పాటు సహా పలువురు యువ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. నాయకులందరూ వేదికపైకి వచ్చి వధూవరులను ఆశీర్వదించి, వారికి బంగారు భవిష్యత్తు లభించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజమోహన్ రెడ్డి తమ కుమారుడి వివాహానికి హాజరై, ఆశీర్వదించినందుకు నాయకులకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగపల్లి అంజయ్య స్వామి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రాల్లోని ఒక ఫంక్షన్ హాల్ లో ప్రముఖ వ్యాపారవేత్త సిద్దిపేట రాజూరి స్వరూప శ్రీనివాస్ కుమారుడు కోడలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి రేణుక ఎల్లమ్మ బసవలింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి అంజయ్యస్వామి సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ దినేష్ భార్గవి నూతన వధూవరులను ఆశీర్వదించి వేములవాడ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేసి శుభాశీస్సులు అందజేశారు ఇచట పలు వ్యాపార వేత్తలు తదితరులు పాల్గొన్నారు



# ఈదురు గాలులకు కూలిన ప్రహరీ గోడ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ. పంగిడి గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కారణంగా మంగళవారం అర్ధరాత్రి పినిశెట్టి కుమారి ఇంటి ప్రహరీ గోడ కూలింది రాత్రి సమయం కావడంతో ఎవరికి ఎటు వంటి ప్రమాదం జరగలేదు జనసేన పార్టీ సీనియర్ నాయకులు చౌటిపల్లి శివ జనసేన పార్టీ బీసీ నాయకుడు డిఎన్ఎల్ ప్రసాద్ వెంటనే స్పందించి స్పందించి అధికారులకు, వీఆర్వోకి తెలిపారు



# నిజమైన హీరో ప్రాణాలు కాపాడి ప్రజల మనిషి

## గెలుచుకున్న నాగిరెడ్డిపేట ఎస్సై: భార్గవ్ గౌడ్

రక్తదానం చేసిన రోజునే ప్రాణదానం చేసిన ఎస్సై భార్గవ్ గౌడ్ గాయపడిన వ్యక్తికి జీవదాతగా మారిన ఎస్సైలి క్షతగాత్రుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రాణం కాపాడిన ప్రాణదాత

అమరవీరుల స్ఫూర్తితో మానవత్వం చాటుకున్న భార్గవ్ గౌడ్

సేవా మనసుతో ప్రజల మనసు గెలిచిన ఎస్సై భార్గవ్ గౌడ్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిన నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ ఆదర్శంగా నిలిచారు. ఎల్లారెడ్డి పట్టణంలోని దేవనాపల్లి గేటు సమీపంలో బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహన దారుడు ప్రమాదవశాత్తు కిందపడి, తలకు తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావంతో నిస్సహాయంగా పడి ఉన్న వ్యక్తిని గమనించిన ఎస్సై భార్గవ్ గౌడ్, క్షణం కూడా ఆలస్యం చేయకుండా తాను ప్రయాణిస్తున్న పోలీస్ ప్రభుత్వ వాహనాన్ని ఆపి, స్థానికుల సహకారంతో బాధితుడిని స్వయంగా వాహనంలో ఎక్కించుకుని హుటాహుటిన ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే చికిత్స అందించడంతో బాధితుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. అదే రోజు ఉదయం పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో... జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవ కళ్యాణ మండపంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎస్సై భార్గవ్ గౌడ్ స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం తిరిగి నాగిరెడ్డిపేట మండలానికి వెళ్తున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ చూపిన మానవతా ధోరణి, సేవా స్ఫూర్తి ప్రజల ప్రశంసలు పొందుతోంది. రక్తదానం ద్వారా జీవదానం చేసిన ఆయన, మరొకరి ప్రాణం కాపాడి నిజ మైన సేవా దృక్పథాన్ని చాటుకు న్నారు. ప్రజలు ఆయన చేసిన ఈ మానవతా చర్యను అభినందిస్తూ "ఇలాంటి అధి కారులు పోలీస్ విభాగానికి గర్వకారణం" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనిఓ. ఏ ఐ టి యు సి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ వర్కర్స్

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ వినతి పత్రం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనిఓ. ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ వర్కర్స్. రాష్ట్ర అధ్యక్షులు కే.రవిచంద్ర రాష్ట్ర కార్యదర్శి . వి. జయపాల్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి . వారు ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కమిషనర్ రాజేందర్ రెడ్డి ని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయనకు వినతి పత్రం ఇవ్వడం జరిగి ంది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కార్యద ర్శులు వారు మాట్లాడుతూ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని. సర్వే స్టేషన్ ఎలక్ట్రిషన్. కంప్యూటర్ ఆపరేటర్ సిబ్బంది సమస్యల పరిష్కరించాలని వారి యొక్క పని భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కార్మికులు మున్సిపల్ లో పనిచేస్తున్న అన్ని రంగాల్లో కార్మికులకు సంవత్సరం సెలవులు పండగ దినాల సెలవులు మహిళ కార్మికులకు స్వయం పాలన నిర్దిష్టంగా అమలు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని పగటిబద్ధంగా అమలు చేయాలని కామారెడ్డి జనాభా ప్రతిపాదన బట్టి కార్మికులకు సంఖ్యను పెంచాలని కార్మికులకు ఒక కార్మికుడికి రెండు మూడు వార్డులుగా అప్పజెప్పడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని కార్మికులకు కంప్యూటర్ ఆపరేటర్ కామారెడ్డి పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులు వాటర్ వర్క్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు కమిషనర్ కి తెలియడం జరిగింది అనంతరం సమస్యలు పరిష్కరించకుంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పత్రిక ముఖంగా తెలియడం జరిగింది. మున్సిపల్ జీవో ప్రకారం కలిసి వేతనాలు ఇవ్వాలని వారు డిబేట్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి కే.రవిచంద్ర, వి.జయపాల్ రెడ్డి. ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ కామారెడ్డి ఏఐటీయూసీ నాయకులు. ఎల్ దశరథ్. కామారెడ్డి మున్సిపల్ జిల్లా అధ్యక్షులు. ఏం లక్ష్మణ్ కామారెడ్డి మున్సిపల్ అధ్యక్షులు నర్సింగ్ రావు సుదర్శన్ ఆర్ లక్ష్మణ్ జి రాజు సుదర్శన్ ప్రకాష్ ఎల్లా రాజు రాజేందర్ బాబు ప్రేమలత వరుణ్ అంబిక మేఘ సాయి వహేబ్ ప్రభాకర్ ఈ కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.




# కార్మిక సంఘాల సహకారం ఉండాలి - జిఎం రాధాకృష్ణ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధ వారం గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి యూనియన్ నాయకులతో 11 వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించారు. ఏరియా జి.ఎం ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జి.ఎం ఎం. రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయ కులతో మాట్లాడుతు సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని అన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదక తలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యతను ఇస్తుంది అని తెలిపారు. గత సమా వేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు. పరిష్కరించిన సమ స్యలను వివరించారు. గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్పత్తి లక్ష్య సాధనలో ఎల్లప్పుడూ సహకరిస్తున్నట్లుగా మును ముందు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజ య ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం సురేష్, సివిల్ ఎస్.ఇ రాము, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డి.వై.సీ.ఎం.వో ఎం.మధు కుమార్, డి.వై.పి.ఎం సందీప్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏఐటీయూసీ జాయింట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, సీనియర్ అధికా రులు, గుర్తింపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తక్షణ చర్యలకై అప్రమత్తంగా ఉండండి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి...తుఫాన్ నేపధ్యం లో అధికారులంతా ప్రజలందరికీ తగిన సేవలు అందిస్తూ అందుబాటులో ఉండా లని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంక టేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆయన 'మొంథా' తుఫాన్ పై క్షేత్ర స్థాయిలో పర్యటించి, ప్రజల అవసరాలను, తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొ ంటున్న ప్రజలను కలుసు కునేందుకు, ప్రభుత్వం అందించే సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను పరిశీలిం- చేందుకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు తాళ్లపూడి విచ్చేసి, మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన త మండలం లోని అన్నదేవరపేట గ్రామంలో 'మొంథా' తుఫాన్ కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న పురాతన బ్రిడ్జిని, నేలకూలిన ఇళ్ళు మరియు పరిసర ప్రాంత ప్రజలకోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన సందర్శించారు. గజ్జరం లో నీట మునిగిన చేలను సందర్శించారు. ప్రక్కిలంక లో గట్టు ప్రక్క తాత్కాలిక నివాసలుండే గంగిరెడ్డి వార్ల కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.ప్రక్కిలంక పున రావాస కేంద్రం వద్ద పిల్లకు బిస్కెట్స్, పాలు ఇవ్వలేదని తెలుసుకున్న ఎమ్మెల్యే ముప్పిడి ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పునరావాసం లో ఎటు వంటి లోటు రాకూడదని తహసీల్దార్ ని ఆదేశించారు. సురయ్యపేట దగ్గర కాలనీ లో తమకు ఇళ్ళు కట్టలేదని, అది పనికి రాని స్థలం అని, కోర్ట్ లో వుందన్నారని భాదితులు చెప్పటం తో ఆగ్రహించిన ఎమ్మెల్యే, తహశీల్ధార్ ను పిలిచి వెంటనే వీరి సమస్య గురించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తుఫాన్ డ్యూటీ చేసే వారు బాధ్యత గా ఉండాలని, లేకుంటే మిరే భాద్యులు అని హెచ్చరించారు. అన్న దేవర పేట లో డంపింగ్ యార్డ్ వద్ద రోడ్ పైకి వచ్చిన చెత్తను చూసి ఉద్యోగులు అసలు పని చేస్తున్నారా ? లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రక్కిలంక పునరావాసం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సంద ర్శిస్తూ, ఎక్సపైర్ మందులు ఉన్నాయేమో చూసు కోవలన్నారు. పెద్దెవం లో మృతి చెందిన వ్యక్తి గురించి పూర్తి వివరాలు సేకరించాలని తుఫాన్ గాలులకు వ్యక్తి మృతి చెందారని సమాచారం అందిం దన్నారు. సమీక్ష పాల్గొన్న అధికారులం దరికి అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఈ సమయం లో విధులు పట్ల నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ప్రక్కిలంక, అన్న దేవరపేట గ్రామాల్లో అవసరమైన విద్యుత్ స్తంభాలు వేయాలని అక్కడికక్కడే ట్రాన్స్కో ఉద్యోగులని ఆదేశించారు. ఎక్కడా త్రాగు నీటి ఇబ్బంది రాకూడదని, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను, నీట మునిగిన పంటల వివరాలు సేకరించాలని వ్యవసాయ ఆధి కారి ని, గ్రామాల్లో ఎక్కడా చెత్త కనబ డకూడదని పంచాయతీ ద్వారా ఆ పనులు అన్ని చేయించాలని ఎంపీడీఓ ను ఆదేశి ంచారు. పెద్దెవం లో పడిపోయిన వరి చేలని సందర్శించారు ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మొంథా తుఫాన్ బీభత్సం... పంటలు నీటమునిగాయి,... ఆందోళనలో రైతులు

**మార్కాపురం, అక్టోబర్ 29, నీలగిరివార్త ప్రతినిధి.**

మొంత తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు మార్కాపురం మండలంలో విపరీతమైన నష్టాన్ని మిగిల్చాయి. మండలంలోని బోడపాడు, జమ్మనపల్లి, వేములకోట, తిప్పాయపాలెం, గజ్జలకొండ తదితర గ్రామాల్లో పంట పొలాలు పూర్తిగా నీటమునిగిపోయాయి.ధాన్యం, కంది, వేరుశనగ, కాపస్ వంటి పంటలు నీటిలో మునిగి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని చోట్ల రహదారులు దెబ్బతిని గ్రామాలకు రాకపోకలు కూడా అంతరాయం కలిగింది. రైతులు ప్రభుత్వాన్ని నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.



# మొంథా తుపాన్ బాధితులకు ఆపన్న హస్తం

**ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసినసయ్యద్ గౌస్ మోహిద్దీన్. వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి.**

మార్కాపురం అక్టోబర్ 29

నీలగిరి వార్తా ప్రతినిధి.

మార్కాపురం పట్టణంలో మొంథా తుపాన్ ప్రభావం తో వర్షాల కారణంగా జనజీవితం అస్తవ్యస్థలుగా ఎదుర్కొంటున్న పేద ప్రజలకు మాస్టర్ సోషల్ సర్వీస్ తరపున ఆహార ప్యాకేట్లను వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేద ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడమే తమ నేత యొక్క నైజం అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న వేళ మార్కాపురం పట్టణంలో పలు ప్రాంతాలు జలమయంగా మారాయని, వాటివల్ల కష్టాలు ఎదుర్కొంటున్న పేదలకు పలు రకాల ఆహార ప్యాకెట్లను వితరణ చేసి ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు. కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన సేవ అని,ఇలాంటి సేవ చేయడానికి తమ ప్రియతమ నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదర్శమని ఆయన వెల్లడించారు.ప్రతి వైసీపీ నేత, కార్యకర్త ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి ప్రజల నేతగా వై.ఎస్.ఆర్ పేరుగాంచారని, అలాంటి నేత ను ఆదర్శంగా తీసుకొని పేదలను ఆదుకుంటున్నామని ఆయన వెల్లడించారు..ఇలాంటి విపత్తుల సమయంలో మానవతా దృక్పథంతో చేసే ఏ చిన్న సహాయమైనా బాధితులకు ఎంతో ఊరట కలిగిస్తుందని ఆయన తెలిపారు. ముందు కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలను తాను కొనసాగిస్తానని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు.కష్ట సమయంలో ఆపద్బాంధవుడులా! తమ ఆకలి తీర్చడానికి తోడ్పడిన సయ్యద్ గౌస్





మోహిద్దీన్ కి తుఫాన్ బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు నాయకులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో చినూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %ఒ% కో-ఆర్డినేషన్ మెంబర్ కంచన్పల్లి మురళి గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల సమక్షంలో కేక్ కట్ చేయించి వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండి భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు . తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట మండల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ , మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమామ్ సాబ్ , మండల ఎం వై ఎఫ్ అధ్యక్షులు సంతోష్ నాయకులు షాహిద్ భాష ప్రశాంత్ చింటూ మధు గౌడ్ బాలాజీ విజయ్ ఏసు తదితరులు పాల్గొన్నారు



# పంట పొలాలు పరిశీలించిన తెదేపా నాయకులు

కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన రైతు నాగిరెడ్డి కృష్ణ నాగిరెడ్డి శ్రీనుబాబు చౌటుపల్లి శివ తిరుమల స్కూల్ పక్కన గల పొలం మూడు రోజులు కురుస్తున్న మొంథా తుఫాన్ వర్షాలు కారణంగా మరియు గాలి ఎక్కువ ప్రభావం చూపడం వలన వరి పంట నీట మునగడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఐపంగిడి తెలుగుదేశం నాయకులు బుధవారం తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం వచ్చే విధంగా కృషి చేస్తామని రైతులకుహామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ కొనకల్ల రాజేష్ ఆతుకూరి నాగేంద్ర మారిశెట్టి సాయి పాల్గొన్నారు.



# వంతన పిల్లర్ కూలిపోయింది

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట లో కొవ్వాడ కాల్వ పై గల వంద సంవత్సరాల నాటి వంతెన పిల్లర్ తుఫాన్ నేపథ్యం లో పడిపోయింది. అన్నదేవరపేట నుండి టి.మెట్ట, వెంకటాయపాలెం, చెరుకుమిల్లి తదితర గ్రామాల పంట పొలాలకు వెళ్లేందుకు ఈ వంతెన ఉపయోగ పడుతుంది. వర్షం కానీ కొవ్వాడ లో నీటి ప్రవాహం తక్కువగా ఉన్న సమయం లో కొవ్వాడ పై ఉన్న కాజ్ వే ను రహదరిగా వాడతారు. వరదలు వర్షాలు సమయం లో రైతులు పొలాలకు వెళ్లి వచ్చేందుకు పురాతన కాలం నాటి ఈ వంతెన ప్రధాన దారిగాను, ప్రత్యామ్నాయం గాను వినియోగపడుతుంది. ఒక పిల్లర్ పడిపోవడం తో రైతులు పొలాలకు రాకపోకలు కి ఇబ్బంది ఏర్పడింది.



# తుఫాన్ నష్టాలను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

చాగల్లు మండలం కలవలపల్లి గ్రామం రామచంద్రాపురం నందు తుఫాను కారణంగా ఇల్లు కూలిపోయిన నిర్వాసితులైన వారిని సందర్శించి వారికి బియ్యం మరియు నిత్యావసర సరుకులు మరియు వారి అవసరం కొరకు 5000 రూపాయలు కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావుచేతుల మీదుగా ఇవ్వటం జరిగినది . మరియు తుఫాను కారణంగా ఉనగట్ల మరియు కలవలపల్లి పరిసర ప్రాంతాల్లో నేలకొరిగిన వరిమరియు అరటి పంటలను సందర్శించి జరిగిన పంట నష్టం యొక్క వివరములు మండల అధికారులను అడిగి తెలుసుకోవటం జరిగినది . చాగల్లు మండల తహశీల్దారు వారి కార్యాలయంలో తుఫాను గురించి మండల స్థాయి అధికారులు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నందు పాల్గొని ప్రజల సంక్షేమం గురించి తెలుసుకోవటం జరిగినది. ఈ కార్యక్రమం నందు చాగల్లు టీడీపీ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ ఆళ్ల హరి బాబు , ఉనగట్ల సొసైటీ అధ్యక్యులు బొల్లిన శివ నాగేంద్ర కలవలపల్లి సొసైటీ చైర్మన్ అబ్బూరి సీతారామాంజనేయులు గ ప్రత్తిపాటి శశాంక్. ఎమ్మార్వో మేరికం ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు .



# మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టాన్ని పరిశీలించిన కలెక్టర్ కీర్తి చేకూరి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం చాగల్లు మండలంలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను పర్యటించారు. ఆర్డీవో రాణి సుస్మిత, వ్యవసాయ, రెవెన్యూ, సస్యరక్షణ తదితర శాఖల అధికారులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి మాట్లాడి పంటల పరిస్థితిని తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 18 మండలాల్లో వరి పంట, 5 మండలాల్లో మినుము పంట సాగు విస్తీర్ణం ఉందని పేర్కొన్నారు. చాగల్లు మండలంలో మొత్తం 1,941 హెక్టార్లలో వరి సాగు చేయగా, మొంథా తుఫాను ప్రభావంతో 124 హెక్టార్ల పంట పడిపోవడం, 3 హెక్టార్ల పంట నీటమునిగి నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ు "మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఇప్పటి వరకు 13,500 హెక్టార్లలో వరి పంట కూలిపోగా, 2,050 హెక్టార్లలో నీటిలో పాక్షికంగా మునిగిన పరిస్థితి నెలకొంది. తుఫాన్ తగ్గిన తర్వాత వెంటనే రైతులు పంటల రక్షణ చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. నీటమునిగిన పొలాల్లో పిల్ల కాల్వలు ఏర్పాటుచేసి నీరు తక్షణమే బయటకు వెళ్లేలా చూడాలి. పడిపోయిన కంకులను కట్టలుగా చేసి నిలబెట్టడం ద్వారా ధాన్యం నష్టాన్ని నివారించవచ్చు. మొలకలు రాకుండా ఉండేందుకు 5% ఉప్పు ద్రావణాన్ని కంకులపై పిచికారి చేయాలి. కలెక్టర్ మాట్లాడుతూ "ప్రతి రైతు పంట నష్టం వివరాలు సరిగా నమోదు చేసి, ప్రభుత్వం అందించే సాయం పొందేలా అధికారులు చూసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లో ఆర్డీవో రాణి సుస్మిత, ఎమ్మార్వో మేరికం వ్యవసాయ అధికారి శ్రీనివాస్ వ్యవసాయ అధికారులు, చాగల్లు మండల అధికారులు, రైతులు పాల్గొన్నరు



# అభివద్ధి పనులు పక్కగా అమలయ్యేలా ప్లాన్ చేయిండి. శిథిలావస్థ పాఠశాలలను నెల రోజుల్లో కూల్చేయండి

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.**

డుంబ్రిగుడ: నీలగిరి వార్త (ప్రతినిధి)

మండల కేంద్రం డుంబ్రిగుడలో అభివృద్ధి పనులు పక్కగా అమలయ్యేలా నివేదికను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ దినేష్కుమార్ ఆదేశించారు. డుంబ్రిగుడలో పర్యటించిన ఆయన తుపాను ప్రభావంతో దెబ్బతిన్న నివాస గృహాలను పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణాల్లో గృహ లబ్దిదారులతో మాట్లాడి ప్రక్రియను చేపట్టాలన్నారు. ఎకో టూరిజం ద్వారా అభివృద్ధి చెందిన చాపరాయి జలవిహారికి ఆదాయంలో పంచాయతీ 20 శాతం కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఎంపీటీసీ సభ్యురాలు గీత, సర్పంచి వెంకటరావు విన్నవించారు. చాపరాయిలో పార్కింగ్ అభివృద్ధికి ఐటీడీఏ యంత్రాంగం చూసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తహసీల్దార్ త్రివేణికి ఆదేశించారు. మార్గ మధ్యలోని లివిటిపుట్టులో ఆ గ్రామస్థులు చేరుకుని పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం తుపాను ప్రభావంతో వంతార్డలో నేలమట్టమయిన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ప్రమాదకరంగా మారి శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలతోపాటు, అంగన్వాడీ కేంద్రాల భవనాల తొలగింపుకు నెల రోజుల్లో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తుపాను నష్ట నివేదికను త్వరతిగతిన అందజేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు, టీఎన్టీయూ ప్రధాన కార్యదర్శి స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మొంథా తుపాను బాధిత కుటుంబానికి పరామర్శించిన వైఎస్ఆర్సీపీ నాయకులు పాంగి. నరసింగరావు, పొట్టింగి రాంప్రసాద్

డుబ్రిగూడ: నీలగిరి వార్త ( ప్రతినిధి)

మండలంలోని సొవ్వ పంచాయితీ సాగిరివలస గ్రామంలో "మొంథా తుపాను ప్రభావంతో జీలుగుకళ్ళు చెట్టు ఇళ్లపై పడి ఇల్లు ఒక భాగం పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ విషయం అరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి సమాచారం అందగా అరకు ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం ఆదేశాలు మేరకు సాగిరివలస గ్రామానికి చేరుకొని వంతల గోపినాథ్ బాధిత కుటుంబానికి పరామర్శించిన వైఎస్ఆర్సీపీ నాయకులు అరకు అసెంబ్లీ వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా ప్రతినిధి పాంగి నరసింగరావుడుంబ్రిగూడ మండల వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షుడు పొట్టంగి రాంప్రసాద్లు ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు మాట్లాడుతూ జరిగిన ఘటన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పడుకున్న సమయంలో చెట్టు పడిందని అన్నారు. ఇంట్లో ఉన్న ధాన్యం, చోడి వంటి నిత్యావసర సరుకులు తడిచిపొందని, దేవుడు దయ వల్ల ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. ఇల్లు బాగుచేసుకొనుటకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వైఎస్ఆర్సీపీ నాయకులు మాట్లాడుతూఅరకు ఎమ్మెల్యే దృష్టికి మరియు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొనివెళ్ళి సమస్య పరిష్కారం కోసం కృషీ చేస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొర్ర దొన్ను, వాలంటీర్ కొర్ర రాజు, పేసా కార్యదర్శి వంతల గోవర్ధన్ వైఎస్ఆర్సీపీ కొర్ర లవకుషా గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



# మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు పరిశీలించిన జనసేన నాయకుడు ఇమ్మడి కాశీనాథ్..

మార్కాపురం, అక్టోబర్ 29, నీలగిరివార్త ప్రతినిధి.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఆయన, తుఫాన్ బలహీనపడినప్పటికీ భారీ వర్షాలు కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు. అలాగే, వరద ప్రభావిత ప్రాంతాల్లో పంట కాలువలు, చెరువులు, డ్రెయినేజీ మార్గాలను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావం తగ్గించేందుకు ముందస్తు చర్యలు చేపట్టి ప్రజల భద్రత కోసం కృషి చేసిన రెవిన్యూ, మున్సిపల్ మరియు పోలీస్ శాఖల అధికారులను ఆయన అభినందించారు.





